RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY



VOLUME: 17 | ISSUE: 292 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 20-5-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 292 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 20-5-2026 | పేజీలు : 8 | రూ: 2/-




***విశాఖపట్నం నగరం... ఉత్తరాంధ్ర ఆర్థిక రాజధాని... కోట్ల రూపాయల భూముల విలువలతో దేశవ్యాప్తంగా పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్న మెట్రో నగరం. అలాంటి నగర అభివృద్ధికి దిక్సూచి కావాల్సిన వీఎంఆర్డీఏ ఇప్పుడు రాజకీయ వ్యూహాలకు వేదికగా మారిందా..? మాస్టర్ ప్లాన్ మార్పుల పేరుతో కోట్ల రూపాయల భూవిలువలు ఒక్కరాత్రిలో పెరగడానికి ఎవరు కారణం..? "ఇద్దరి మాస్టర్ ప్లాన్" అంటూ రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చల వెనుక అసలు కథ ఏమిటి..?***

## సిటిజన్ టైమ్స్ ప్రత్యేక కథనం

**విశాఖపట్నం, కంచర్ల సందీప్, ఎడిటర్**

ఇప్పుడు ఇదే ప్రశ్న విశాఖ రియల్ ఎస్టేట్ వర్గాల్లోనే కాదు... ప్రభుత్వ కార్యాలయాల కారిడార్లలో కూడా హాట్ టాపిక్‌గా మారింది.

**మాస్టర్ ప్లాన్ మార్పుల వెనుక భారీ వ్యూహమా..?**

సాధారణంగా మాస్టర్ ప్లాన్ అంటే నగర భవిష్యత్తు అభివృద్ధికి రూపొందించే ప్రణాళిక. ఏ ప్రాంతంలో నివాసాలు, ఎక్కడ పరిశ్రమలు, ఎక్కడ గ్రీన్ జోన్, ఎక్కడ కమర్షియల్ జోన్ ఉండాలో నిర్ణయించేది ఇదే.

కానీ విశాఖలో పరిస్థితి వేరుగా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది రాజకీయ ప్రముఖులకు, వారి అనుచరులకు, బంధువులకు లాభం చేకూరేలా భూముల వర్గీకరణలు మార్చుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. గ్రీన్ జోన్‌గా ఉన్న భూములు అకస్మాత్తుగా రెసిడెన్షియల్ జోన్‌గా మారడం... కొండ ప్రాంతాలకు కమర్షియల్ అనుమతులు రావడం... భవిష్యత్తులో రోడ్లు వచ్చే పేరుతో భూముల ధరలు అమాంతం పెరగడం... ఇవన్నీ యాదృచ్ఛికమా..? లేక పక్కా ప్రణాళికలో భాగమా..? అన్న అనుమానాలు ప్రజల్లో పెరుగుతున్నాయి.

**"వియ్యంకుడు రాజకీయాలు" అంటే ఇదేనా..?**

రాజకీయాల్లో బంధుత్వాల ప్రభావం కొత్త విషయం కాదు. కానీ ఇప్పుడు విశాఖ రాజకీయాల్లో "వియ్యంకుడు రాజకీయాలు" అనే పదమే చర్చనీయాంశంగా మారింది.

ఒకరికి అధికార బలం... మరొకరికి భూవ్యాపార అనుభవం... ఇంకొకరికి అధికార యంత్రాంగంపై పట్టు... ఈ మూడు కలిస్తే మాస్టర్ ప్లాన్‌లే మారిపోతాయా..? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

రాజకీయ సంబంధాలు, కుటుంబ బంధాలు, ఆర్థిక ప్రయోజనాలు--- ఆల్ ఇన్ వన్ గా మారితే ప్రజా ప్రయోజనాలు పక్కకు వెళ్లిపోతాయని పట్టణ ప్రణాళిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

"నగర భవిష్యత్తు నిర్ణయించే మాస్టర్ ప్లాన్‌ను కొందరి భవిష్యత్తు కోసమే వాడుతున్నారా..?" అని విశాఖ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**రైతుల భూములు... రియల్ ఎస్టేట్ బంగారు గనులా..?**

వీఎంఆర్డీఏ పరిధిలోని అనేక గ్రామాల్లో గత కొంతకాలంగా భూముల కొనుగోళ్లు పెరిగాయని సమాచారం. ముఖ్యంగా భవిష్యత్తులో జోన్ మారే అవకాశం ఉందని ముందే తెలుసుకున్న కొందరు పెద్దఎత్తున భూములు కొనుగోలు చేశారనే ప్రచారం జరుగుతోంది. ఒకప్పుడు ఎకరాకు కొన్ని లక్షలే పలికిన భూములు... ఇప్పుడు కోట్లలో విలువ చెబుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

**ప్రశ్న ఏమిటంటే...**

ఈ సమాచారమంతా ముందే ఎవరికీ తెలుసు..?

జోన్ మార్పుల ఫైళ్లు బయటకు రాకముందే భూములు కొన్న వారు ఎవరు..?

వారి వెనుక రాజకీయ ఆశ్రయం ఉందా..?

ఇవి ఇప్పుడు విశాఖలో ప్రజలు అడుగుతున్న కీలక ప్రశ్నలు.

మాస్టర్ ప్లాన్ మారితే... సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటి..?

ఒక ప్రాంతం గ్రీన్ జోన్‌గా ఉంటే రైతు వ్యవసాయం చేసుకుంటాడు. కానీ అదే ప్రాంతం కమర్షియల్ జోన్‌గా మారితే అక్కడ భూమి ధరలు పెరుగుతాయి. చివరికి స్థానికులు అక్కడ ఉండలేని పరిస్థితి వస్తుంది.

చిన్న రైతులు భూములు అమ్ముకుని బయటకు వెళ్లాల్సి వస్తుంది. పెద్ద పెట్టుబడిదారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు రంగంలోకి దిగుతాయి.

ఇదే పరిస్థితి ఇప్పటికే విశాఖ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు.

"అభివృద్ధి పేరుతో స్థానికులను బయటకు నెట్టేస్తున్నారు" అనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

అధికార యంత్రాంగం మౌనం ఎందుకు..?

మాస్టర్ ప్లాన్ మార్పులపై ప్రజల అభ్యంతరాలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు..?

ప్రజా విచారణలు నిజంగానే పారదర్శకంగా జరిగాయా..?

లేదా కేవలం నిబంధనల కోసమే నిర్వహించారా..?

ఎంతమంది ప్రజల అభ్యంతరాలు స్వీకరించారు..?

ఎన్ని తిరస్కరించారు..?

ఈ వివరాలు బయటకు వస్తేనే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయని పట్టణాభివృద్ధి నిపుణులు అంటున్నారు.

రాజకీయ భవిష్యత్తు కోసం నగర భవిష్యత్తుతో ఆటా..?

విశాఖను పరిపాలనా రాజధానిగా ప్రకటించిన తర్వాత భూముల విలువలు భారీగా పెరిగాయి. ఇప్పుడు అదే పరిస్థితిని ఉపయోగించుకుని కొందరు తమ రాజకీయ, ఆర్థిక భవిష్యత్తును బలోపేతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

"ఈరోజు మాస్టర్ ప్లాన్ మార్పులు... రేపు పెద్ద ప్రాజెక్టుల పేరుతో భూసేకరణలు... చివరికి మొత్తం వ్యవస్థ కొందరి చేతుల్లోకి వెళుతుందా..?" అన్న ఆందోళన సామాన్యుల్లో పెరుగుతోంది.

ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు ఇవే...

మాస్టర్ ప్లాన్ మార్పుల వల్ల అసలు లాభం ఎవరికి..?

మార్పులకు ముందు భూములు కొనుగోలు చేసిన వారు ఎవరు..?

రాజకీయ కుటుంబాల పాత్ర ఉందా..?

వీఎంఆర్డీఏ నిర్ణయాల్లో పారదర్శకత ఎక్కడ..?

ప్రజా ప్రయోజనాల కంటే ప్రైవేట్ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా..?

**కొసమెరుపు ఏమిటంటే**

విశాఖ భవిష్యత్తు అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదు... లక్షలాది మంది ప్రజల జీవితం. అలాంటి నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ మార్పులు పూర్తిగా పారదర్శకంగా ఉండాలి.

అధికారంలో ఉన్నవారు ఎవ్వరైనా సరే... ప్రజా ఆస్తుల విషయంలో అనుమానాలకు తావులేకుండా వ్యవహరించాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే "అభివృద్ధి" అనే మాటే ప్రజల్లో అనుమానాస్పదంగా మారే ప్రమాదం ఉంది.

**విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయాలా..?**

లేక కొందరి ఆర్థిక సామ్రాజ్యాల కోసం వినియోగించాలా..?

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది ఇప్పుడు అధికార యంత్రాంగమే.

# తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోంది

## రాహుల్ గాంధీ



తరువాయి 2లో..

# రండి... సాంకేతిక విప్లవం తెద్దాం

### యూరోపియన్ సీఈవోల సమావేశంలో మోదీ

### భారత ప్రధానికి నార్వే అత్యున్నత పౌర పురస్కారం



తరువాయి 2లో..

# నింగిలోకి వెళ్లేందుకు నీటిలో శిక్షణ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

మానవసహిత అంతరిక్షయాత్రల కోసం

తరువాయి 2లో..






# పెట్టుబడులకు అగ్రశ్రేణి గమ్యస్థానంగా ఏపీ

### 'యువ సంగం' కార్యక్రమంలో గవర్నర్

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

దేశంలో పెట్టుబడులకు అగ్రగామి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందని గవర్నర్ అబ్దుల్‌నజీర్ అన్నారు. భారతదేశపు మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 25 శాతం పైగా

తరువాయి 2లో..

# తీరం మనదే.. వేటా మనదే..

# రాజీలేదు...

కావలి నియోజకవర్గం తుమ్మలపెంటలో చంద్రబాబు సభ

మత్స్యకార సేవలో భాగంగా 1.30 లక్షల కుటుంబాల ఖాతాల్లోకి రూ.262 కోట్లు జమ

వేట నిషేధ భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

తీరం మనదే, వేట మనదేనని.. ఇతర రాష్ట్రాల మత్స్యకారులను అనుమతించేది లేదని స్పష్టీకరణ

కావలికి పలు అభివృద్ధి పనుల మంజూరు

వేదికపైనే అధికారుల పనితీరును సమీక్షించిన సీఎం



**కావలి, సిటిజన్ టైమ్స్**

"తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు.

తరువాయి 2లో..

# రాష్ట్రమంతటా గ్రీన్‌షాపులు

## ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా అమలుచేస్తున్న స్వచ్ఛ రథాల విధానం మంచి ఫలితాలు ఇస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. 'ప్రజలు స్వచ్ఛ రథాల వద్ద

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

### జనసేనలో మూడు విభాగాలు..

# సక్సెస్ అయితేనా.. !

జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో పవన్ కల్యాణ్ దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు పెద్ద పీట వేస్తున్నారు. దీనిలో భాగంగానే ఆయన మూడు విభాగాలను ప్రస్తావించారు. లక్ష్యదళ్, నిర్వాహక దళ్, పరిపాలక దళ్ పేరుతో మూడు విభాగాలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. వాస్తవానికి ఇలాంటి దళాలు.. ఆర్ ఎస్ ఎస్‌లో మాత్రమే ఉన్నాయి. వీటి ద్వారా.. బీజేపీకి వెన్నుదన్నుగా ఆర్ ఎస్ ఎస్ వ్యవహరిస్తోంది. లక్ష్యదళ్: జనసేన పార్టీ అధినేత చెబుతున్నట్టుగా.. లక్ష్యదళ్ ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తారు. నిస్వార్థకంగా పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తారు. వీరిలో అంతా యువకులు, మహిళలు మాత్రమే ఉంటారు. వీరిలక్ష్యం పార్టీని డెవలప్ చేయడమే. ఎలాంటి పదవినీ ఆశించకుండా.. పనిచేయడమే. ఆర్ ఎస్ ఎస్‌లో ఈ తరహా దళాలు ఉన్నాయి. ఇవి.. బీజేపీ కోసం పనిచేస్తాయి. ఇలానే జనసేన కోసం ఈ లక్ష్య దళ్ పనిచేయనుంది. నిర్వాహక దళ్: పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతోపాటు.. పార్టీ మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతో వివరించనున్నాయి. ఈ నిర్వాహక దళ్.. కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయం చేస్తుంది. నేరుగా ప్రజలతో.. లక్ష్య దళ్ సంబంధాలు పెట్టుకుంటే.. నిర్వాహక దళ్.. వారిని ముందుకు నడిస్తుంది. తద్వారా పార్టీకి బలమైన వ్యూహాలను అందిస్తుంది. ఇది.. సక్సెస్ అయితే.. జనసేనను ముందుకు నడిపించే బాధ్యత నిర్వాహక దళ్‌పైనే ఉంటుంది. పరిపాలక దళ్: రేపు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. పదవులను ఈ దళంలోని వారికే ఇస్తారు. అయితే.. ఇదేమీ ఆషా మాషీ కాదు. విధాన పరమైన నిర్ణయాలతోపాటు.. పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించడం.. కార్యాచరణకు వీలుగా విధానాలు తయారు చేయడం.. కూటమిని ఐక్యంగా ఉంచే గురుతర బాధ్యతలను తీసుకోవడం .. వంటివి పరిపాలక దళ్ ప్రధాన కర్తవ్యం. అంతేకాదు.. నిర్వాహక, లక్ష్య దళాలను ముందుకు నడిపించే బాధ్యత కూడా వీరిపైనే ఉంటుంది. సో.. ఇలా మూడు విభాగాలను బలోపేతం చేయడం ద్వారా.. క్షేత్రస్థాయిలో పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకు వచ్చేందుకు అవకాశం ఉంటుందని పవన్ అంచనా వేస్తున్నారు.

## తీరం మనదే.. వేటా మనదే..

# రాజీలేదు...

ఎవరికోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కులు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం" అని సీఎం చంద్రబాబు (జష్ఠుఅంతీఖుఝుఎబ) స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కావలిలో 'మత్స్యకారుల సేవ' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సీఎం మాట్లాడారు. "మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ.20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

**రాబోయే రోజుల్లో కావలి 'కనకపట్నం'గా పాత పేరు సార్థకం అవుతుంది: సీఎం చంద్రబాబు**

రాష్ట్రంలోని మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే తన ప్రభుత్వ లక్ష్యమని, వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంటలో మంగళవారం జరిగిన 'మత్స్యకార సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని సుదీర్ఘ ప్రసంగం చేశారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచేందుకు 1,30,796 కుటుంబాలకు రూ. 20,000 చొప్పున మొత్తం రూ. 262 కోట్లను వారి బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం గత ప్రభుత్వమిచ్చిన రూ.10 వేల భృతిని రూ.20 వేలకు పెంచామని గుర్తుచేశారు. ఒకప్పుడు వాణిజ్య వైభవంతో తులతూగి 'కనకపట్నం'గా పేరుగాంచిన కావలి, మళ్ళీ తన పూర్వపు కీర్తిని సంతరించుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకెళ్లి, ఆ పేరును సార్థకం చేసుకోబోతోందని అన్నారు. ఇది కేవలం ఆశాభావం కాదని, తాము ఇస్తున్న స్పష్టమైన హామీ అని తెలిపారు.

**కనకపట్నం' కావలికి వరాల జల్లు**

స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విజ్ఞప్తి మేరకు, కావలి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి వరాల జల్లు కురిపించారు. ఈ ప్రకటనలతో కావలి భవిష్యత్ చిత్రం కళ్ళకు కట్టినట్టయింది. 25 మత్స్యకార గ్రామాలను అనుసంధానించేందుకు రూ. 6.27 కోట్లతో మెటల్ రోడ్ల నిర్మాణం. రైతులు, మత్స్యకారులకు జీవనాధారమైన బకింగ్‌హామ్ కాలువ పూడికతీత పనులకు రూ. 6.9 కోట్లు. ప్రాంతంలో దీర్ఘకాలిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి అత్యంత కీలకమైన 220/133/33 కేవీ సబ్‌స్టేషన్‌కు తక్షణ ఆమోదం. ఈ పనుల విలువ రూ. 13 కోట్లకు పైగా ఉండటంతో, రాబోయే రోజుల్లో కావలి రూపురేఖలు మారనున్నాయని స్పష్టమైంది. దీనికి తోడు రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం, సమీప ఇండస్ట్రియల్ కారిడార్లతో ఈ ప్రాంతం అభివృద్ధికి మకుటాయమానంగా నిలుస్తుందని, కావలి నిజమైన 'కనకపట్నం'గా విలసిల్లుతుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**అలలపై బతుకులకు... రూ. 20 వేల అండ**

ప్రాణాలను పణంగా పెట్టి, సముద్రపు అలలతో నిత్యం పోరాడే మత్స్యకార సోదరుల కష్టాలు తనకు తెలుసంటూ ప్రసంగం ప్రారంభించిన ముఖ్యమంత్రి, వారి కుటుంబాలకు అండగా నిలవడమే తన ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఉద్ఘాటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, వేట నిషేధ భృతిని రూ.10,000 నుంచి ఏకంగా రూ.20,000కు పెంచుతున్నట్లు ప్రకటించి, సభా ప్రాంగణంలో హర్షాతిరేకాలు నింపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఇందుకోసం రూ. 262 కోట్లను బటన్ నొక్కి వారి ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు తెలిపారు. "మీరు ధైర్యంగా వేటకు వెళ్ళండి. మీ కుటుంబాలను ఆదుకునే బాధ్యత నాది. మీ కష్టాన్ని గుర్తించి, గౌరవించే ప్రభుత్వం ఇది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**'తీరం మనదే.. వేట మనదే'.. పొరుగువారికి సింహగర్జన**

మత్స్యకారుల హక్కుల పరిరక్షణ విషయంలో తన ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో ముఖ్యమంత్రి తన మాటల్లో స్పష్టం చేశారు. "తీరం మనదే, బోటు మనదే, వేట మనదే. ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదు. మన సముద్ర జలాల్లోకి పొరుగు రాష్ట్రాల బోట్లు అక్రమంగా ప్రవేశిస్తే ఉపేక్షించేది లేదు. వారిని వెంటాడతాం, వేటాడతాం. మన మత్స్యకారుల సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. తీరప్రాంతంలో నిఘాను పటిష్ఠం చేస్తామని, పెట్రోలింగ్ బోట్ల సంఖ్యను పెంచుతామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, మత్స్యకారుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, 60 శాతం సబ్సిడీతో 200 అత్యాధునిక మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో మత్స్యకారులు ఆనందంతో కేరింతలు కొట్టారు.

**సముద్రపు నాచుతో మహిళల జీవితాల్లో మార్పు**

కేవలం తక్షణ సాయంతోనే సరిపెట్టకుండా, మత్స్యకారులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలబెట్టడమే తన లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "సముద్ర గర్భంలో అపార సంపద దాగి ఉంది. దానిని మీ అభివృద్ధికి సోపానంగా మారుస్తాను. మగవారు వేటకు వెళ్తే, మన ఆడబిడ్డలు తీరంలోనే ఉంటూ అదనపు ఆదాయం సంపాదించే మార్గం చూపిస్తాను" అంటూ సముద్రపు నాచు (సీవీడ్) సాగు ప్రాజెక్టును ఆవిష్కరించారు.

"ఈ సీవీడ్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్ ఉంది. మన డ్వాక్రా మహిళలకు ఆధునిక సాంకేతికత అందించి, దీని సాగులో శిక్షణ ఇప్పించి, వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాను. మీ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ కల్పించే బాధ్యత నాది. నేను మీకు ముఖ్యమంత్రినే కాదు, ఒక 'మార్కెట్ మేనేజర్'గా కూడా పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు.

**వేదికపైనే అధికారులకు క్లాస్.. పాలనలో పరుగు**

తన పాలనలో పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేస్తానని చెప్పడమే కాదు, చంద్రబాబు దానిని వేదికపైనే ఆచరించి చూపారు. నెల్లూరు జిల్లాలో వివిధ శాఖల పనితీరుపై ప్రజల సంతృప్తి శాతాన్ని విశ్లేషిస్తూ, అధికారులకు అక్కడికక్కడే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక సంతృప్తి శాతం సాధించిన జిల్లా కలెక్టర్‌తో పాటు ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులను పేరుపేరునా అభినందించారు. అదే సమయంలో, ఆర్టీసీ, దేవదాయ, గ్రామీణ నీటి సరఫరా వంటి శాఖల్లో పనితీరు మెరుగుపరుచుకోవాలని సున్నితంగా సూచించారు. "ప్రజాసేవలో అలసత్వం వద్దు. ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి" అని హితవు పలికారు.

# నింగిలోకి వెళ్లేందుకు నీటిలో శిక్షణ

భారత్‌కు చెందిన ఓ అంకుర సంస్థ ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా నీటి అడుగున ప్రయోగాత్మక ఆవాసాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఇది వ్యోమగాములకు శిక్షణ ఇవ్వడానికి, అంతరిక్ష యాత్రను సిమ్యులేట్ చేయడానికి అక్కరకొస్తుంది.

**నీటి అడుగున ఎందుకు?**

అంతరిక్షంలో సూక్ష్మ గురుత్వాకర్షణ శక్తి ఉంటుంది. అందువల్ల వ్యోమగాములు భారరహిత స్థితిని ఎదుర్కొంటారు. దీనికితోడు ఒంటరితనం, చిన్న ప్రదేశంలోనే ఉండాల్సిన పరిస్థితి, పరిమిత కదలికలు, పరిసరాలను చూసే దృక్కోణంతోపాటు శరీర సమతౌల్యంలో మార్పు వంటి ఇబ్బందులు తప్పవు. వీరు పనుల నిర్వహించే తీరు కూడా విభిన్నంగా ఉంటుంది. దీనివల్ల వారికి శారీరక, మానసిక సవాళ్లు ఎదురవుతాయి. మొత్తంమీద రోదసిలో వ్యోమగాముల జీవనం చాలా సంక్లిష్టభరితం. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కఠోర శిక్షణ అవసరం. ఇందుకు రోదసి పరిస్థితులను అనుకరించే వ్యవస్థను సిద్ధం చేయాలి. సూక్ష్మ గురుత్వాకర్షణను అనుకరించడానికి భూమిపై అత్యంత అనువైన ప్రదేశం.. నీటి అడుగు భాగమే. అక్కడ ఆవాసం ఏర్పాటు చేస్తే వ్యోమగాములు స్పేస్‌వాక్‌లు నిర్వహించే తీరు, ఆవాసంలో వారి కదలికలు, పరికరాల నిర్వహణ తీరును శాస్త్రవేత్తలు పరిశీలించొచ్చు.

**మనకెందుకు?**

'గగన్‌యాన్' పేరిట భారత్ తొలి మానవసహిత రోదసి యాత్రకు సిద్ధం కావడంతోపాటు స్వీయ అంతరిక్ష కేంద్ర నిర్మాణానికి పూనుకుంటోంది. చందమామపైకి భారతీయులను పంపడానికీ ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఈ నేపథ్యంలో సుదీర్ఘ అంతరిక్ష యాత్రలకు వ్యోమగాములను సన్నద్ధం చేయాల్సిన అవసరం భారత్‌కు ఏర్పడింది.

**ఎప్పుడు ఏర్పాటు?**

అంతరిక్షయాత్రను అనుకరించే హైపర్‌బారిక్ ఆవాస కార్యక్రమానికి భారత్‌లో ఆకా స్పేస్ అనే సంస్థ శ్రీకారం చుట్టబోతోంది. నీటి అడుగున సిద్ధమయ్యే ఈ కేంద్రం ఈ ఏడాది చివర్లోగా కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. అండర్‌వాటర్ న్యూట్రల్ బయాన్సీని ఉపయోగించి.. భారరహిత స్థితికి సంబంధించిన కొన్ని అంశాలను సిమ్యులేట్ చేయడం ఇందులో ముఖ్యాంశం. తొలుత నీటి అడుగున నియంత్రిత పరిస్థితుల్లో ఈ మిషన్ పనిచేస్తుంది. దీనివల్ల పరిశోధకులు ఆవాస, పర్యావరణ నియంత్రణ వ్యవస్థలు, వ్యోమగాముల మానసిక స్థితి, బయోమెడికల్ పర్యవేక్షణను సురక్షితంగా చేపట్టగలుగుతారు. ఆ తర్వాతి దశలో అధునాతన అండర్‌వాటర్ ప్రయోగాలు నిర్వహించనున్నారు.

# సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్‌గా అరుణ్ రిచర్డ్ బాధ్యతల స్వీకరణ

**గుంటూరు, సిటిజన్ టైమ్స్, మే 20:**

సెంట్రల్ జి.ఎస్.టి గుంటూరు కమిషనరేట్ నూతన కమిషనర్ గా అరుణ్ రిచర్డ్ గుంటూరు కన్నావారితోటలోని జి.ఎస్.టి ప్రధాన కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2007 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ కు చెందిన ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ అధికారి. అరుణ్ రిచర్డ్ విశాఖపట్నం జి.ఎస్.టి, కస్టమ్స్ జోన్ లోని ఐదు కమిషనరేట్లకు అప్పీలెట్ అథారిటి గా, సెంట్రల్ ట్యాక్స్, కస్టమ్స్ అప్పీల్స్ కమిషనర్ గా పనిచేస్తూ, గుంటూరు జి.ఎస్.టి కి బదిలీ పై వచ్చారు. కమిషనర్ మాతృబాష తెలుగు. సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ పరిధిలోకి రాష్ట్రంలోని కోనసీమ జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలు వస్తాయి. ఈ జిల్లాల్లోని ఐదు జి.ఎస్.టి డివిజన్ కార్యాలయాలకు, 36 జి.ఎస్.టి రేంజ్ ఆఫీసు కార్యాలయాలకు



కమిషనర్ ప్రాతినిధ్యం వహిస్తారు. కమిషనర్ నేతృత్వంలో అదనపు కమిషనర్లు, సంయుక్త కమిషనర్లు, డిప్యూటీ మరియు అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు పన్ను వసూళ్లపై దృష్టి సారిస్తారు. అరుణ్ రిచర్డ్ నూతనంగా ఛార్జ్ తీసుకున్న సందర్భంగా శాఖాపరంగా వివిధ హోదాలలోని అధికారులు, ఉద్యోగ సంఘాల




నేతలు ఆయనను కలిసి, పుష్ప గుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. తొలుత కమిషనర్ కు అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, జాయింట్ కమిషనర్ దేవ్ కుమార్, పి.ఆర్.ఓ ఆర్.పి.పి కుమార్ ఘనమైన స్వాగతం పలికారు. సిబ్బంది మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి

# తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోంది రాహుల్ గాంధీ

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ముమ్ముందు చాలా కష్టకాలం రానుందని చెప్పిన ఆయన.. చాలా సంవత్సరాలుగా చూడని తీవ్ర ఆర్థిక సంక్షోభం రాబోతోందన్నారు. అదానీ, అంబానీ వంటి వారిపై ఇది ఎటువంటి ప్రభావం చూపదని.. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపైనే తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీకి చేరుకున్న రాహుల్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. పొదుపు చర్యలకు పిలుపునిచ్చిన ప్రధాని మోదీ వాటిని ఆయన మాత్రం పాటించడం లేదని విమర్శించారు. విదేశాలకు వెళ్లవద్దని చెబుతూ.. ప్రపంచ పర్యటనలు చేస్తున్నారన్నారు.

# రండి... సాంకేతిక విప్లవం తెద్దాం

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

భారత్-ఐరోపా భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వం, సుస్థిరాభివృద్ధి, ఉమ్మడి శ్రేయస్సుకు బలమైన స్తంభంలా మారాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్త అనిశ్చితి, సరఫరా వ్యవస్థలపై ఒత్తిడి, ఇంధన భద్రత, వాతావరణ మార్పుల సవాళ్ల మధ్య భారత్-యూరప్ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌లో వోల్వో సంస్థ సోమవారం నిర్వహించిన యూరోపియన్ సీఈవోల రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. "భారత్- యూరప్ సంబంధాలు కీలక మలుపు తిరుగుతున్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై ఏకాభిప్రాయం కుదిరింది. దాన్ని త్వరగా అమలు చేసేందుకు ఇరుపక్షాలు కృషి చేస్తున్నాయి. యువ జనాభా, విస్తరిస్తున్న మధ్యతరగతి, మౌలిక వసతుల అభివృద్ధి భారతదేశ వృద్ధికి కొత్త ఊపునిస్తున్నాయి. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నూతన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. సంస్కరణల వల్ల గత పన్నెండేళ్లుగా అభివృద్ధి వేగంగా కొనసాగుతోంది" అని వివరించారు. తదుపరి టెక్నాలజీ విప్లవాన్ని భారత్‌లోనే సంయుక్తంగా సృష్టించాలని ఐరోపా కంపెనీలను కోరారు.

# పెట్టుబడులకు అగ్రశ్రేణి గమ్యస్థానంగా ఏపి

వాటాను ఏపీనే దక్కించుకుందని పేర్కొన్నారు. ఆవిష్కరణ, సుస్థిరత, ప్రపంచస్థాయి పట్టణ రూపకల్పన ఆధారంగా అమరావతి నిర్మితమవుతోందని చెప్పారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఒక మార్గదర్శక సదుపాయమని అభివర్ణించారు. 'ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్'లో భాగంగా మహారాష్ట్ర విద్యార్థులతో విజయవాడలోని లోక్‌భవన్‌లో నిర్వహించిన 'యువ సంగం' కార్యక్రమంలో సోమవారం ఆయన మాట్లాడారు. 'భారతదేశానికి అమూల్యమైన కలికితురాయి ఏపీ. దేశ మత్స్య సంపద ఉత్పత్తుల ఎగుమతుల్లో 40 శాతం వాటాతో అతిపెద్ద రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. 3 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 19 కేంద్రీయ స్వయంప్రతిపత్తి సంస్థలు, 28 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 7 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 13 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలతో దేశంలోనే అగ్రగామి విద్య, ఆవిష్కరణ కేంద్రంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోంది' అని వెల్లడించారు.

# రాష్ట్రమంతటా గ్రీన్‌షాపులు

పొడి వ్యర్థాలిచ్చి, నిత్యావసరాలు తీసుకెళ్లే ఈ విధానం బాగుంది. దీనిని మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవాలి. దీంతో పాటు తిరుపతి జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ కింద తీసుకొచ్చిన గ్రీన్‌షాప్ విధానాన్నీ రాష్ట్రమంతా అమలు చేయాలి. వీటి వద్ద కూడా పొడి వ్యర్థాలిచ్చి నిత్యావసరాలు తీసుకెళ్లొచ్చని తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలి. స్వచ్ఛ రథాల ద్వారా ఏప్రిల్‌లో 18.86 లక్షల కేజీల చెత్త సేకరించాం. వీటి విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుంది' అని పవన్ చెప్పారు. సోమవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పవన్ మాట్లాడుతూ.. 'స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలందరికీ తెలిసేలా చేసేందుకు, ప్రత్యేకంగా ఒక డ్యాష్‌బోర్డు రూపొందించాలి. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్ల నిర్మాణం, అభివృద్ధి పనులన్నీ అందులో తెలుసుకునే అవకాశం ఉండాలి. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం రోడ్ల పనులు చేపట్టేముందు కచ్చితంగా ఎప్పటిలోపు పూర్తిచేస్తామనే గడువు పెట్టుకొని పూర్తి చేయాలి. నాణ్యతలో ఎక్కడా రాజీపడకూడదు. నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన ఉంటేనే రోడ్ల పరిస్థితి అర్థమవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలి' అని సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్‌దండే, కమిషనర్ కృష్ణతేజ, ఈఎన్సీ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వస్తేనే తెలుగు దేశం పార్టీకి మళ్ళీ భవిష్యత్తు

## నారా లోకేష్ కి మించిన జనాదరణ ఎన్టీఆర్ కి ఉంది -అత్యధిక శాతం మంది అభిప్రాయం కూడా ఇదే

## గూగుల్ డేటా సెంటర్ తో ప్రయోజనం లేదు -తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కీలక వ్యాఖ్యలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 20**

తెలుగు దేశం పార్టీ 2029 లో కూడా మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి జూనియర్ ఎన్టీఆర్ అవసరం తప్పనిసరి అని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఈనెల 20వ తేదీన ఎన్టీఆర్ జన్మదినం నేపథ్యంలో బి.వి.రామ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మంగళవారం ఉదయం డాబాగార్డెన్స్ లోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పని చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఇదే క్రమంలో ఆయన కుమార్తె పురందరేశ్వరి, నందమూరి హరికృష్ణ తండ్రి వారసత్వాన్ని అనుసరించగలిగారన్నారు. అయితే పురందరేశ్వరి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీలో కొనసాగుతుండగా.. హరికృష్ణ దురదృష్టవశాత్తు, ఈ లోకం నుంచి దూరమయ్యారని ప్రస్తావించారు. నందమూరి బాలకృష్ణ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నప్పటికీ తండ్రి మార్కును ఆయన సొంతం చేసుకోలేకపోయారన్నారు. ఈ పరిస్థితులలో యువతరం నాయకులు తెర పైకి రావాల్సిన అవసరం ఉందని రామ్ ప్రస్తావించారు. ఇటు మన రాష్ట్రంలో లోకేష్, పవన్ కళ్యాణ్, పొరుగున ఉన్న తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ ఇదే కోవలోకి వస్తారన్నారు.



**ఎన్టీఆర్ వారసుడు ఎవరు ?**

అయితే నాటి ఎన్టీఆర్ వారసుడు ఎవరు అనే ప్రస్తావనకు వచ్చేసరికి ప్రశ్నార్థకం మాత్రమే కనిపిస్తుందన్నారు. ఈ పరిస్థితులలో నాటి నందమూరి తారక రామారావు పేరుతో పాటు అంతటి ప్రజాదరణ కలిగిన వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అని తను భావిస్తున్నానన్నారు. తన అభిప్రాయంతో తెలుగు ప్రజలు కూడా ఏకీభవిస్తారని.. అత్యధిక శాతం మంది అభిప్రాయం కూడా ఇదే అవుతుందనే నమ్మకం తనకు ఉందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే నాడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ 2029 లో కూడా మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీకి జూనియర్ ఎన్టీఆర్ అవసరం తప్పనిసరి అని బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో 2029 ఎన్నికలకు మరో మూడేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ... ఇప్పటి నుంచే జూనియర్ ఎన్టీఆర్ ప్రత్యక్ష రాజకీయాల వైపు అడుగుల వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి నుంచే ఆ ప్రయత్నం మొదలుపెడితే 2029 ఎన్నికల నాటికి తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అత్యంత బలమైన పార్టీగా అవతరిస్తుందన్నారు.

**గూగుల్ డేటా సెంటర్ తో ప్రయోజనం లేదు**

విశాఖపట్నంకి గూగుల్ డేటా సెంటర్ వస్తే పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారని.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంటెలిజెన్స్ చీఫ్ గా పని చేసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏ.బీ.వెంకటేశ్వరరావు అంచనా ప్రకారం 500 ఉద్యోగాలకు మించి రావన్నారు. ఈ పరిస్థితులలో గూగుల్ డేటా సెంటర్ వల్ల నిజంగా లక్షలాది ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం ఉంటే అదే అంశంపై ఈ నెల 17న చర్చకు రావాలని సవాల్ చేసానన్నారు. అయితే నారా లోకేష్ స్పందించకపోవడం వల్ల గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేసినా.. 500కి మించి ఉద్యోగాలు రావని సులువుగా అర్థమవుతుంది అన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎంతో విలువైన భూములను ఎకరా 99 పైసలు చొప్పున దారాదత్తం చేయాల్సిన అవసరం ఏముందని, 27 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ సబ్సిడీ ఎందుకోసం అని బి.వి.రామ్ ప్రశ్నించారు.

**చంద్రబాబుకు ధన్యవాదాలు**

మహానాడును తక్కువ ఖర్చుతో హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్న తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను తాను అభినందిస్తున్నానని తెలిపారు. ఇంధన సంక్షోభం నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన మహానాడు ను రద్దు చేయాలని తెలుగు శక్తి అంతకుముందే డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు ప్రజల క్షేమం కోసం పార్టీలతో సంబంధం లేకుండా తెలుగు శక్తి పోరాటం చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, పెద్దాడ రమణ, పెంటకోట త్రినాధ రావు, సన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై సైబర్ క్రైం పోలీసుల ఉక్కుపాదం

### ముగ్గుర్ని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసుల



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే :19**

విశాఖ నగరంలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేస్తున్న ముగ్గురు బుకీలను సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో అనకాపల్లికి చెందిన లగుడు రవికుమార్ (50), పెందుర్తి మండలం జంగాలపాలెంకు చెందిన గోరపల్లి శివ అప్పారావు (48), కంచరపాలెం జోగారావునగర్‌కు చెందిన జోగి శ్రీనివాస్ (32)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. “క్రికెట్ గురు”, “లైన్ గురు”, “క్రిక్‌బెజ్”, “ఎస్‌విన్ ఎక్స్చేంజ్” వంటి యాప్స్, వెబ్‌సైట్ల ద్వారా వాట్సాప్ లింకులు పంపి యువతను బెట్టింగ్ వైపు ఆకర్షిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుంచి సెల్‌ఫోన్లు, రూ.30 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురినీ కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించారు. సాంకేతిక ఆధారాలతో ముఠాను ఛేదించిన సైబర్ క్రైం పోలీసుల పనితీరును అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్లు భవానీ ప్రసాద్, బీఎండీ ప్రసాద్ ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

## విశాఖ నుంచి బిజెపిలోకి భారీగా చేరికలు

### భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైన శీలం.వి.వి.ఎస్. ఎన్.మూర్తి



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 20:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్నారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మరియు విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు పరశురాం ఆధ్వర్యంలో ‘ శ్రీ విద్యా వికాస్ స్కూల్ ‘ అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర కార్యదర్శి శీలం వి.వి.ఎస్. ఎన్ . మూర్తి మరియు తనతో వచ్చిన కార్యకర్తలను వందలాదిమంది కార్యకర్తల మధ్య పార్టీ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ బిజెపి పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, నిబద్ధతతో అమలు చేస్తున్న పార్టీలోకి చేరడం ఎంతో సంతోషకరమని తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షులు పరశురాం మాట్లాడుతూ యువ నాయకులు పార్టీలో చేరడం వల్ల బిజెపి మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రానున్న స్థానిక కార్పొరేటర్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా కచ్చితంగా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శీలం. వి.వి.ఎస్ ఎన్.మూర్తి మాట్లాడుతూ పార్టీ తనకు ఏ బాధ్యతలు చెప్పిన తూచా తప్పకుండా నిర్వర్తిస్తానని,అలాగే పార్టీ అభివృద్ధికి దోహద పడతానని తెలిపారు. దేశంలో అభివృద్ధిని చూసి తనతోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగింది.

## గ్రామీణ ప్రజలకు ప్రత్యేక పిజిఆర్ఎస్ సేవలు

### అధికారులకు కలెక్టర్ టి.నిషాంతి ఆదేశాలు

**పాడేరు, సిటిజన్ టైమ్స్, మే :19**

డుంబ్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.నిషాంతి ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో కలిసి ఈ కార్యక్రమం లో బుధవారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ, పెన్షన్ పథకాలు, గృహ నిర్మాణం, రహదారులు, తాగునీరు, ఆరోగ్యం, విద్య, గిరిజన సంక్షేమం, విద్యుత్, రేషన్ కార్డులు, ఉపాధి తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు సమర్పించవచ్చని తెలిపారు. సమస్యల త్వరిత పరిష్కారం కోసం సంబంధిత పత్రాలు వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు.



## మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - సమస్త జీవరాశినీ కాపాడుకోవడం మన బాధ్యత

### - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, పెంచాలి - పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

### - బండారు అప్పలనాయుడు ,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్, జివిఎంసి





**సబ్బవరం, సిటిజన్ టైమ్స్, మే 20**

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని జివిఎంసి అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ బండారు అప్పలనాయుడు కోరారు. మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా సబ్బవరం లోని దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం లో ఎన్ సి సి 13వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ నీరజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిసరాలుపరిశుభ్రంగా ఉంటే మనందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, పెంచాలి అని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో విశాఖపట్నం కి మొదటి స్థానంలో ఉంచె బాధ్యత మనదే అని వివరించారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి జివిఎంసి చేస్తున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లెఫ్ట్ నెంట్ కల్నల్ నీరజ్ కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం లు స్కాంద పురాణంలో వ్యాస మహర్షి పేర్కొన్న మొక్కలు నాటారు. ప్రధానంగా శ్లోకం: అశ్వత్థమేకం పిచుమందమేకం న్యగ్రోధమేకం దశ తిన్త్రిణీకం ।కపిత్థ బిల్వ్వ మలకత్రయాంచ పంచామ్రవాపీ నరకన్ న పశ్యేత్ । ప్రకారం ఒక రావి చెట్టు (అశ్వత్థం), ఒక వేప చెట్టు (పిచుమందం), ఒక మర్రి చెట్టు (న్యగ్రోధము), పది చింత చెట్లు (తిన్త్రిణీకం), ఒక వెలగ చెట్టు (కపిత్థ), ఒక మారేడు చెట్టు (బిల్వ), మూడు ఉసిరి చెట్లు (ఆమలకత్రయము), మరియు ఐదు మామిడి చెట్లు (పంచామ్ర) - ప్రతి ఒక్కరూ నాటి పెంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి క్యాడెట్లకు రాయపురెడ్డి లక్ష్మి ఔషధ గుణాలు కలిగిన మొక్కలు గురించి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ స్వర్ణిం ప్రభాత్, సుభేదార్ మేజర్ డి రాజేంద్రన్, సుభేధార్ ఆర్డినరీ కెప్టెన్ జి శ్రీధర్, మేజర్ కళ్యాణ్ అశోక్, లెఫ్ట్ నెంట్ వి సన్యాసి నాయుడు, లెఫ్ట్ నెంట్ ఉదయ్ కిరణ్, చీఫ్ ఆఫీసర్ లత, కుమార్ చంద్ర తదితరులు పాల్గొని మాట్లాడారు.

## గంజాయి మత్తుకు యువత దూరంగా ఉండాలి

### సీఐ పూడి వరప్రసాద్





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే :19**

విశాఖపట్నంలోని జబ్బర్ తోట ప్రాంతంలో డ్రగ్స్, గంజాయి నివారణపై వన్ టౌన్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ లా అండ్ ఆర్డర్ సీఐ పూడి వరప్రసాద్ మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని, మత్తు పదార్థాలు సేవించి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, కిరణ్, గోపి, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే :19**

దక్షిణ నియోజకవర్గంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పెన్షన్లు తదితర సమస్యలపై వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## విలేజ్ గ్రీన్ అంబాసిడర్స్ కు శిక్షణ

**పెద్ద తిప్ప సముద్రం సిటిజన్ టైమ్స్ రిపోర్టర్ మే 19**

పెద్ద తిప్ప సముద్రం మండలం ఎండిఓ ఆఫీసు నందు గ్రామ గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈ ఓ ఆర్ డి మరియు పంచాయతీ కార్యదర్శులు వీరి సమక్షంలో గ్రామ అంబాసిడర్లకు ట్రై సైకిల్స్ వాడకం గురించి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ చెత్త తడి చెత్త పొడి చెత్తగా విభజించి డంపింగ్ యార్డ్ లకు తరలించి వీటిని సేంద్రియ ఎరువులుగా చేసి వినియోగించాలని వారిని కోరారు.



## మోటార్ వెహికల్ యాక్ట్ ఏమి చెబుతుంది





దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు పెరుగుతున్న నేపథ్యంలో మోటార్ వెహికల్స్ యాక్ట్ 1988 తో పాటు ఇటీవల అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023 మరియు భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023 చట్టాల ప్రకారం కూడా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. రోడ్డు భద్రతను కాపాడడం, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను రక్షించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను అమలు చేస్తోంది. మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి , ఇన్సూరెన్స్, వంటి పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 3, 181 ప్రకారం 5 వేల వరకు జరిమానా విధించవచ్చు. చిన్నపిల్లలు వాహనం నడిపితే వాహన యజమానిపై 25 వేల జరిమానాతో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. మద్యం సేవించి వాహనం నడపడం సెక్షన్ 185 ప్రకారం తీవ్రమైన నేరం. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే 10 వేల వరకు జరిమానా, జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుంది. అలాగే డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం, అతి వేగంగా వాహనం నడపడం, రెడ్ సిగ్నల్ దాటడం వంటి చర్యలను కూడా ప్రమాదకర డ్రైవింగ్‌గా పోలీసులు పరిగణిస్తున్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన బిఎన్ఎస్ చట్టం ప్రకారం నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల గాయాలు లేదా మరణాలు జరిగితే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారు.బిఎన్ఎస్ సెక్షన్ 281 ప్రకారం నిర్లక్ష్యంగా లేదా ప్రమాదకరంగా వాహనం నడిపి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చు. ఉదాహరణకు నగర రహదారిలో అధిక వేగంతో కారు నడిపి పాదచారిని ఢీకొడితే ఈ సెక్షన్ కింద కేసు నమోదు అవుతుంది. అలాగే బిఎన్ఎస్ సెక్షన్ 106 ప్రకారం నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల వ్యక్తి మరణానికి కారణమైతే కఠిన శిక్షలు అమలులో ఉంటాయి. ముఖ్యంగా ప్రమాదం జరిగిన తర్వాత డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పారిపోతే హిట్ అండ్ రన్ కేసుగా పరిగణించి జైలు శిక్ష మరింత పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు రాత్రి సమయంలో బైక్‌ను ఢీకొట్టి బాధితుడిని రోడ్డుపై వదిలి పారిపోతే బిఎన్ఎస్106 కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయవచ్చు. ప్రమాదం జరిగిన తర్వాత బాధితుడికి సహాయం చేయకుండా వెళ్లిపోవడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, వాహన నంబర్ ప్లేట్ రీడింగ్ సిస్టమ్, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తిస్తున్నారు. ప్రస్తుతం నగరాల్లో ఈ-చలాన్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలపై నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం, ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లు వాడటం, సైలెన్సర్ మార్పులు చేయడం వంటి ఉల్లంఘనలపై కూడా ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే సెక్షన్ 194డి ప్రకారం జరిమానాతో పాటు లైసెన్స్ సస్పెండ్ చేసే అవకాశం ఉంది. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే 108, పోలీసులకు సమాచారం ఇవ్వడం, బాధితుడికి సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు చెబుతున్నారు. “గుడ్ సమారిటన్” నిబంధనల ప్రకారం ప్రమాద బాధితుడికి సహాయం చేసిన వ్యక్తిని చట్టం రక్షిస్తుంది.

**జె. కనక దుర్గా లక్ష్మీ**
**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)**
**ఉత్తరాంధ్ర ఇంచార్జి**

# స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్‌కు పరిశ్రమల మద్దతు అవసరం: కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, మే:19**

అనకాపల్లి జిల్లాలో పేదరిక నిర్మూలన మరియు సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్" కార్యక్రమానికి పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047" సదస్సులో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే 1.34 లక్షల బంగారు కుటుంబాలను గుర్తించినట్లు తెలిపారు. పరిశ్రమలు ఒక గ్రామం లేదా మండలాన్ని దత్తత తీసుకుని మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. వ్యక్తిగతంగా సమయం కేటాయించలేని సంస్థలు క్రౌడ్ ఫండింగ్ లేదా జూ= నిధుల ద్వారా ఫౌండేషన్‌కు సహకరించవచ్చన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత ఆధారంగా అవసరమైన రంగాలకు ఆ నిధులను వినియోగిస్తుందని వివరించారు. స్వర్ణాంధ్ర పి.4 ఫౌండేషన్ స్టేట్ డైరెక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో పరిశ్రమల పాత్ర కీలకమని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్ట్నర్‌షిప్ (పి4) విధానం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, సిపిఓ రామారావు, ఇండస్ట్రీస్ జీఎం పి.కె.పి ప్రసాద్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత చేతిలో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా పలివెలలో కొవ్వొత్తుల ర్యాలీ...

### డ్రైవర్ సుబ్రహ్మణ్యానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



**కొత్తపేట సిటిజన్ టైల్స్ మే19**

వైసిపి పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయని, జగన్మోహన్ రెడ్డి నేరస్తులను కాపాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. వైసీపీ పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన అతని డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంకు నివాళిగా కొత్తపేట ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్లా రమణ ఆధ్వర్యంలో మంగళవారం పలివెల పెదపేటలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీధి సుబ్రహ్మణ్యం చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుబ్రమణ్యం హత్య జరిగి నేటికీ నాలుగేళ్లు గడిచాయని, నాటి వైకాపా పాలనలో దళితులపై అనేక అకృత్యాలు జరిగాయన్నారు. సుబ్రమణ్యంను హత్య చేసి, డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును వైకాపా అధినేత జగన్ కాపాడుతున్నారని విమర్శించారు. వైసిపి హయాంలో వీధి సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్ మరణానికి కారణమయ్యేలా వేధింపులు జరిగాయన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య తదితర అనేక సంక్షేమ పథకాలను సైతం రద్దు చేయడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక తిరిగి సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నామన్నారు. అనంతరం కొవ్వొత్తులను వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ద్వారకా పోలీసుల చొరవతో మహిళ సురక్షితంగా కుటుంబానికి చేరిక



**ద్వారకా, సిటిజన్ టైమ్స్, మే :19**

ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుంచి వెళ్లిపోయిన మహిళ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ద్వారకా పోలీసులు మహిళ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టి ఆమె ఆచూకీని గుర్తించారు. అనంతరం మహిళను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ద్వారకా పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు.

## జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల భోగాపురం గ్రామశీలో విద్యార్థులతో కలిసి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహణ



**కాకినాడ జిల్లా పిఠాపురం మే 19 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం మండలం భోగాపురం గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులతో కలిసి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించ డమైనది. ఈ సందర్భంగా పాఠశాలలో ఈ సంవత్సరం 10వ తరగతిలో 500 దాటి మంచి ఫలితాలు వచ్చాయని మరియు ప్రభుత్వ పాఠశాలలో అమలయ్యే వివిధ పథకాలు గురించి గ్రామస్తులకి వివరించడం జరిగింది. మీ పిల్లలు ను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకట్ల సత్తిబాబు, స్కూల్ చైర్మన్ తోట ఆనంద్ ప్రసాద్, గ్రామ పెద్దలు ,అరిగి వరలక్ష్మి,ఇతర గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులచే నిత్యవసర వస్తువులు పంపిణీ

**మమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మే 19**

మండలంలోని, కొత్తలంక గ్రామం, కుంచనపల్లి మందేశ్వరరావు, ప్రసాద్ ల ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నిక ఆహుతైందని వంగా విజయ్ ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్, వానపల్లి పాలెం గ్రామానికి చెందిన నల్లా మణికంఠ దంపతులు సహకారంతో నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు జనసేన నాయకులు చేతుల మీదుగా ఈరోజు అందించడం జరిగింది. దీనికి గాను బాధిత కుటుంబ సభ్యులు మణికంఠ దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ప్రభుత్వ

### ప్రజా దర్బార్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ





**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ శ్రీనివాస్ మే 19**

ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార విభాగం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి 40 అర్జీలు స్వీకరించారు. రామచంద్రపురం పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రి ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా,ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ స్వర్ణకారుల ఉపాధి, జీవనోపాధి, ప్రభుత్వ పథకాల అమలు, బ్యాంకు రుణాల మంజూరు, కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందే ప్రయోజనాలు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్వర్ణకారుల కుటుంబాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు పేర్కొన్నారు. వినతిపత్రంలో ముఖ్యంగా స్వర్ణకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయడం,కార్మిక సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేయడం,స్వర్ణకారుల దుకాణాలకు రుణ సదుపాయాలు కల్పించడం,యువ స్వర్ణకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలు అందించడం వంటి అంశాలను ప్రస్తావించారు. వారి సమస్యలను విన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు చింతాడ శ్రీనివాస్, తాళాబత్తుల మురళి కృష్ణ, దార్ల శ్రీనివాస్, పొడగట్లపల్లి శ్రీను, త్రిపురారి సుబ్రహ్మణ్యం, కోరుకొండ అచ్యుత రామాచారి, కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మే 21 నుండి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 19**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంటర్మీ డియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే-2026 థియరీ, మే 21. నుండి జూన్ 04.-.2026 వరకు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు వీలుగా స్థానిక కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే-2026 రాష్ట్రవ్యాప్తంగా మే 21-2026 నుండి మే 04- వరకు, ఆదివారాలతో సహా ఉదయం 9:00 నుండి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు నిర్వహించబడతాయని ఇంటర్మీడియట్ విద్యాబోర్డు కార్యదర్శి తెలిపారు. జిల్లాలో 30 థియరీ పరీక్షా కేంద్రాలు ఉన్నాయని, పరీక్షల సజావుగా నిర్వహణను పర్యవేక్షించడానికి, పర్యవేక్షించడా నికి అమలాపురం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సిబ్బందితో ఒక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడిందన్నారు కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులు స్వీకరించి తక్షణ పరిష్కారం కొరకు ముగ్గురు అధికారులను నియమించడం జరిగిందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖకు సంబంధించి డిఐపిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, జి మౌనిక జూనియర్ లెక్చరర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, అమలాపురం వారిని, పి. సత్య వాణి, బ్రహ్మసామేద్యం వారిని సమన్వయ విభాగానికి నియమించారన్నారు. పైన పేర్కొన్న సిబ్బందికి , వారికి అప్పగించబడిన విధులను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. సోషల్ మీడియా వేదికలపై ఏదైనా ప్రతికూల మైన, తప్పుదోవ పట్టించే విషయాలను పర్యవేక్షించి, సకాలంలో చర్యలు,తక్షణ దిద్దుబాటు కోసం ఆ విషయాన్ని జిల్లా పరి పాలన విభాగానికి ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వెంటనే తెలియజేయాలని ఆదేశించారు. ముగ్గురు అధికారులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చంద్రశేఖర బాబు తో పాటు అనుసంధాన అధికారులు,విభాగాధిప తులతో సక్రమంగా సమన్వయం చేసుకుంటూ,పరీక్షల ప్రక్రియ మొత్తాన్ని పర్యవేక్షించి, పరీక్షలు క్రమబద్ధంగా ప్రశాంతంగా జరిగేల చూడాలని ఆయన ప్రకటనలో ఆదేశించారు.

## అప్కోస్ ను ఎత్తివేస్తే ప్రభుత్వం నేరుగా జీతాలు ఇవ్వాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు ఆర్ ఎం సి ముందు మున్సిపల్ కార్మికుల ధర్నా



**రాజమండ్రి, సిటిజన్ టైమ్స్ మే 19**

రాష్ట్ర ప్రభుత్వం అప్కోస్ ను రద్దు చేసే ఆలోచన ఉంటే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి ప్రభుత్వం నేరుగా జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అంతక ముందు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాంబాబు లు మాట్లాడుతూ అప్కోస్ లో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలలు పనిచేస్తున్న ఇప్పటికీ జీతాలు మంజూరు కాలేదని అన్నారు. అదేవిధంగా 60 సంవత్సరాల పూర్తయిన పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు కూడా వెంటనే ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు .రిక్షా కార్మికులు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని 12 గంటలు పనిచేయించుకుని కేవలం రూ 9 వేలు మాత్రమే వేతనం ఇస్తున్నారని వారికి 21 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు గిరి గుడుపు గిరి, రాజమండ్రి నగర కార్యదర్శి కాకి శారద, పనతల పోలమ్మ, వి సుగుణాకర్, మీసాల దేవి భవాని, సరస్వతి లోకేశ్వరి, మంగళగిరి వెంకట లక్ష్మి , సంగారెడ్డి లక్ష్మి, అల్లం రూపేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి నేత కృష్ణారావును కలసిన ఖాదర్ భాష

**పొదిలి, సిటిజన్ టైమ్స్ మే 19**

మార్కాపురం జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమితులైన పివి కృష్ణారావును జిల్లా బిజెపి మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష కలిశారు. మంగళవారం నాడు ఖాదర్ బాషా మార్కాపురంలో కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావును ఖాదర్ భాషా శాలువాతో సత్కరిం చి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణారావును కలసిన వారిలో ఖాదర్ భాష తో పాటు బిజెపి నాయకులు డాక్టర్ కిరణ్, ఎం రామకృష్ణ, కే శ్రీకాంత్, ఎం శివప్రసాద్, బి వి ఆర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



# రాష్ట్రీయ బాల స్వస్థ అమలు పై కేంద్ర బృందం పరిశీలన

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. దుర్గారావు దొర

**ముమ్మిడివరం /అమలాపురం**

**సిటిజన్ టైమ్స్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ మే 19**

కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమాల అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు ?డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గా రావు దొర వెల్లడించారు. కోనసీమ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలు తీరును దాని ప్రగతిని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ విశాఖపట్నం ప్రతినిధి డాక్టర్ రమణ యద్ద మంగళవారం జిల్లాలో పర్యటించారు.?ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మల్టీ సెంట్రిక్ స్టడీ' లో భాగంగా ఈ క్షేత్రస్థాయి మూల్యాంకన ప్రక్రియ జరుగుతోందని వివరించారు. జిల్లాలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ద్వారా పిల్లలకు అందుతున్న వైద్య సేవలు, ప్రస్తుత స్థితిగతులపై ఆర్బీఎస్కే జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ముమ్మిడివరం కార్యాలయం నందు కేంద్ర ప్రతినిధికి సమగ్రంగా వివరించారు. అదేవిధంగా ?సమన్వయ సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయి తనిఖీలు




చేపట్టారన్నారు.?ఈ సందర్భం గా కేంద్ర ప్రతినిధి డాక్టర్ రమణ యద్ద జిల్లా ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్ర మం కేవలం వైద్య శాఖకే పరిమితం కాకుండా, పిల్లల సమగ్రవికా సానికి తోడ్పడేలా ఐ.సి.డి.ఎస్, పాఠశాల విద్యాశాఖ వంటి అనుబంధ విభాగాల అధి కారులతో ఉన్నత స్థాయి సమ న్వయ సమావేశాన్ని నిర్వహించారన్నారు.?అనంతరం, జిల్లా కేంద్రం అమలాపురంలోని జిల్లా సత్వర వైద్య సేవల కేంద్రాన్ని బృంద సభ్యులు సందర్శించారన్నారు. అక్కడ అందుతున్న సేవల వివరాలు, వైద్య సిబ్బంది హాజరు, పనితీరుతో పాటు కేంద్రంలో అందుబాటులో ఉన్న




అత్యాధునిక వైద్య పరికరాల ప్రస్తుత పరిస్థితిని స్వయంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన నిరంతర మూల్యాంకన ప్రక్రియ ఈ నెల 22 వరకు జిల్లాలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డి సి హెచ్ ఎస్ కార్తీక్ ఆర్బీఎస్కే ,ఎన్సీడీ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమలత ,జిల్లా విద్యా శాఖాధికారి పి నాగేశ్వర రావు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. నాగమణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెంది న ఇతర ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో జనసేన పార్టీ స్థూపాలకు శ్రీకారం



**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ మే 19**

నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన, పట్టణ అధ్యక్షులు, గొల్లపల్లి కృష్ణ, కొండ్రెడ్డి శ్రీనివాస్, పర్యవేక్షణలో రామచంద్రపురం పట్టణం అన్ని వార్డులలో,జనసేన పార్టీ స్థూపాల నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో జనసేన పార్టీ స్తూపాలను నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# శ్రీ కుక్కుటేశ్వర స్వామి దర్శించిన అమలాపురం వైసిపి కోఆర్డినేటర్ శ్రీకాంత్







**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 19**

కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పాదగయా క్షేత్రమైన పిఠాపురంలో వెలసిన శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఈరోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వారికి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.

# త్రాగునీటి కష్టాలు

**జి కొండూరు:( సిటిజన్ టైమ్స్ ):మే :19**

ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలం గడ్డ మనుగు లోయ, కడిమి పోతవరం గ్రామాల్లో త్రాగునీటి కష్టాలు తీవ్రమయ్యాయి. నీటి కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తుందని, పాలకులు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఎన్నోఏళ్లుగా గుడిసెల్లోనే మగ్గుతున్న ఇళ్ల స్థలాలు, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మాకు ప్రభుత్వంత్రాగునీటి సమస్య తీర్చాలని కోరారు.



# వీధి సుబ్రహ్మణ్యం హత్య, డాక్టర్ సుధాకర్‌కు వేధింపులే వైసీపీ అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ: ఎమ్మెల్యే ఆనందరావు

### వైసీపీ హయాంలో దళితులపై అరాచకాలు, అణచివేత సజీవ సాక్ష్యాలు

### వైసీపీ పాలనలో ప్రశ్నించే గొంతుకల అణిచివేతపై క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్తాం

### అమలాపురం ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే ఆగ్రహం -ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 19**

వైసీపీ పాలనలో దళిత సామాజిక వర్గాలపై జరిగిన అరాచకాలు, అణచివేత, వ్యవస్థాగత అన్యాయాలపై అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొని, వైసీపీ హయాంలో ఎస్సీలపై జరిగిన ప్రధాన దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో దళిత యువత భద్రత, శ్రమకు దక్కాల్సిన గౌరవం పూర్తిగా లోపించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా పాలకులు రాజకీయ అధికారంతో ఎలా దుర్వినియోగానికి పాల్పడ్డారో, జవాబుదారీతనం లేకుండా ఎలా వ్యవహరించారో చెప్పడానికి వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ల ఘటనలే సజీవ సాక్ష్యాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ, గత వైసీపీ ఎమ్మెల్సీ వద్ద మాజీ డ్రైవర్‌గా పనిచేసిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యాన్ని, ఎమ్మెల్సీతో తలెత్తిన వివాదం కారణంగా దారుణంగా హత్య చేశారనే ఆరోపణలు ఉన్నాయని గుర్తుచేశారు. బాధితుడి మృతదేహాన్ని తీసుకొచ్చి వాళ్ల ఇంటి వద్దే పడేసి, మొదట్లో దీనిని ఒక రోడ్డు ప్రమాదంగా నమ్మించేందుకు కుట్రపూరిత ప్రయత్నం చేశారని మండిపడ్డారు.అయితే తీవ్రంగా కొట్టడం వల్లే ఆయన మరణించాడని దర్యాప్తులో తేలిందని, రాజకీయ అండతో జరిగిన ఈ దారుణాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. కోవిడ్-19 విపత్కర సమయంలో ప్రజల ప్రాణాల కోసం పీపీఈ కిట్ల కొరతపై ఆందోళన లేవనెత్తినందుకు ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ అనస్థిటిస్ట్ డాక్టర్ సుధాకర్‌ను దారుణంగా వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనను సస్పెండ్ చేయడమే కాకుండా, బహిరంగంగా అరెస్టు చేసి అవమానించారని, వైసీపీ పాలనలో ప్రశ్నించే గొంతుకలను ఎలా అణిచివేశారో, దళిత వృత్తినిపుణులను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో చెప్పడానికి డాక్టర్ సుధాకర్ ఒక ప్రతీకగా మిగిలిపోయారని అన్నారు.ఈ దౌర్జన్యాలు, వ్యవస్థాగత అన్యాయాలపై దళిత యువజన సంఘాలు, ఆరోగ్య నిపుణులు, స్థానిక వర్గాలలో అవగాహన కల్పించేందుకు నేటి నుండి (మే 19) మూడు రోజుల పాటు (మే 19, 20, 21 తేదీలలో) నియోజకవర్గవ్యాప్తంగా, ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో సంస్మరణ కార్యక్రమాలు, సామూహిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా కాలనీ స్థాయిలో కొవ్వొత్తుల ప్రదర్శనలు, స్మృతి చిహ్నాల ఏర్పాటు, డాక్టర్ సుధాకర్ జ్ఞాపకార్థం ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దళిత వ్యక్తులు, వృత్తిపరమైన నిపుణులు, మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలపై జరిగిన విరంతర బెదిరింపులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దళిత హక్కుల సంఘాలు, స్థానిక యువత ప్రజలందరూ ఐక్యంగా నిలబడాలని ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. చట్టం ముందు అందరూ సమానులేనని, బాధితులకు ఆత్మగౌరవం, న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేది లేదని స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఎస్సీ విభాగం నాయకులు,దళిత యువజన సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


### భూ రికార్డుల ఆధునీకరణ

# రీ సర్వే వేగవంతం చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ నిధియా దేవి

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 19**

రైతులు, ప్రజలు తమ భూముల వివరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా రెవెన్యూ వన్ పోర్టల్ ద్వారా సేవలను సులభతరం చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియాదేవి తెలిపారు. మంగళవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి, వివిధ జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి రీ సర్వే రెవెన్యూ వన్ వెన్ యు రికార్డుల డిజిటలైజేషన్ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ 22 ఏ నిషేధిత భూములు అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రసంగిస్తూ భూమి రికార్డుల ఆధునీకరణ, రీ-సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లాలో భూ పరిపాలనను మరింత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించేం దుకు రెవెన్యూ శాఖ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన వివిధ కార్యక్రమాల ద్వారా ఆశిం చిన పురోగతిని తీసుకురావాలని సూచించారు.భూముల రీ-సర్వే, పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ మరియు రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ రెవెన్యూ వన్ పనులు జిల్లాలో శరవేగంగా నిర్వహించాలన్నారు. రీ-సర్వే ?జిల్లాలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం డ్రోన్లు, రోవర్లు ఉపయోగించి చేపట్టిన భూముల రీ-సర్వే ప్రక్రియ 5 దశకు చేరుకుందన్నారు. సర్వే పూర్తిచేసిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసి, సరిహద్దు వివాదాలను పరిష్కరించి రాజముద్రతో కూడిన డిజిటలైజేషన్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తదుపరి విడత సర్వేను కూడా నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసేందుకు రెవెన్యూ, సర్వే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్షేత్రస్థాయిలోనే సరిహద్దులు నిర్ధారించాలన్నారు. చట్టబద్ధ మైన హక్కులు ఉండి, పొరపాటున 22- ఏ జాబితాలో చేరిన రైతుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ దరఖాస్తులను రీ-వెరిఫికేషన్ చేసి,అర్హత కలిగిన భూములను నిషేధిత జాబితా నుండి తొలగించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరుగుతోందన్నారు. దీనివల్ల రైతులకు తమ



భూములపై పూర్తి స్వేచ్ఛ క్రయ విక్రయాల హక్కులు సంక్రమింప చేయడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ రీ-సర్వే పూర్తి చేసుకుని, రికార్డులు క్లియర్ అయిన ప్రతి రైతుకు కొత్తగా డిజైన్ చేసిన క్యూఆర్ కోడ్ తో అత్యంత భద్రతతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల ను పంపిణీ చేపట్టి రైతులకు నేరుగా వారి గ్రామాల్లోనే ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో పాస్ పుస్తకాలు అందిస్తున్నామన్నారు.?మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరితగతిన ముద్రణ పూర్తి చేసి, పంపిణీ చేసేందుకు చర్య లు గైకొనడం జరుగుతుందన్నారు.?రెవెన్యూ వన్ రికార్డుల డిజిటలైజేషన్ చేపట్టి ??జిల్లాలోని వందేళ్ల నాటి పాత రెవెన్యూ రికార్డులు ఫేర్ అడంగల్, ఎఫ్.ఎం.బీ, అన్నింటినీ వంద శాతం డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు.?దీనివల్ల భూముల ట్యాంపరింగ్‌కు అడ్డుకట్ట పడటమే కాకుండా వెబ్ ల్యాండ్ డేటా అత్యంత సురక్షితంగా ఉంటుందన్నారు. ప్రజలు ఎక్కడి నుంచైనా తమ భూమి నకళ్లను ఆన్‌లైన్‌లో పొందే సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వి.సుబ్బారావు,ఆర్డీవోలు ఏ.సరళావతి, జి.మమ్మీ, సెక్షన్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# మంత్రితో ఎమ్మెల్యే కీలక చర్చలు

**గన్నవరంలో సి-డాక్ కేంద్రం ఏర్పాటుపై కీలక చర్చలు**

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో మాట్లాడి ప్రాజెక్టు ప్రక్రియ వేగవంతం చేస్తానని మంత్రి లోకేష్ హామీ**

**రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రూ.200 కోట్ల కేంద్ర నిధులతో సి-డాక్ ప్రాజెక్టు**



**మంగళగిరి:( సిటిజన్ టైమ్స్ ): మే:19:**

గన్నవరం నియోజకవర్గాన్ని ఐటీ, ఉపాధి రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కృషి చేస్తున్నారు. గన్నవరంలో ప్రతిష్టాత్మక సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు కై మంగళవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేకంగా కలిసి చర్చించారు. గన్నవరంలో సి-డాక్ బృందం పర్యటించి కేంద్రం ఏర్పాటు కోసం చర్చలు జరిపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడి ప్రాజెక్టు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలోనే 13వ సి-డాక్ కేంద్రంగా గన్నవరం ఎంపిక కానుండగా, ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.200 కోట్ల నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. సి డాక్ ఏర్పాటు అయితే స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వీఎల్ఎస్ఐ వంటి ఆధునిక సాంకేతిక విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తారనీ ఎమ్మెల్యే తెలిపారు. భగవంతుడి దయతో, మంత్రి నారా లోకేష్ కృషితో అతి త్వరలోనే సి-డాక్ కేంద్రం గన్నవరానికి వస్తుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మామిడి తోట దగ్ధం

**నరుకులపాడు:( సిటిజన్ టైమ్స్ ): మే:19**

ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం నరుకులపాడు కోతుల వాగు ప్రక్కన అగ్ని ప్రమాదం సంభవించింది. ఐదు ఎకరాల మామిడి తోట అగ్నికి ఆహుతి అయింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తోటకు నిప్పు పెట్టి ఉంటారని రైతులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయి.



# జిల్లాలో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్






**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ మే 19**

ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం. వేసవి నేపథ్యంలో నీటి సరఫరాపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రతి గ్రామానికి, పట్టణాల్లోని ప్రతి వార్డుకు నిరంతరాయంగా సురక్షితమైన తాగునీరు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో జిల్లాలో త్రాగునీటి పంపిణీ సమస్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల పనితీరు, నిల్వ ట్యాంకుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో వెంటనే మరమ్మతు పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 460 గ్రామాలకు ప్రతిరోజూ 160 ఎంఎల్‌డీ తాగునీటి సరఫరా జరుగుతోందని పేర్కొంటూ, బిజినపల్లి, కోడేరు, వెల్దండ, కొల్లాపూర్ మండలాల్లో నీటి కొరతను అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డిండి రిజర్వాయర్ నుంచి అచ్చంపేట, సర్వాయిపల్లి, కొల్లాపూర్, ఎల్లూరు గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించే లక్ష్యాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని, ఫీల్డ్ స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా కూడా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్య

### దొంగతనం ఆరోపణలతో మనస్థాపం



**హైదరాబాద్, సిటీజన్ టైమ్స్, మే 19**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (ఎజఖ)లో విషాదం చోటుచేసుకుంది. యూనివర్సిటీ క్యాంపస్‌లోని చెరువులో దూకి ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మయాంక్ కుందు అనే విద్యార్థి యూనివర్సిటీలో ఎంఏ ఎకనామిక్స్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. గతంలో క్యాంపస్‌లో రెండు ల్యాప్‌టాప్‌లు దొంగిలించాడనే ఆరోపణలు మయాంక్‌పై వచ్చాయి. తాజాగా క్యాంపస్‌లో మరొక ల్యాప్‌టాప్ పోయింది. ఈ నేపథ్యంలో అందరూ తననే దొంగగా అనుమానిస్తూ, ముద్ర వేస్తున్నారని మయాంక్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో తీవ్ర మనోవేదనతో యూనివర్సిటీలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న యూనివర్సిటీ సెక్యూరిటీ సిబ్బంది వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండంచర్ల చెంచు కాలనీలో 'జన్ బాగిదారి' గ్రామ సభ



**పెద్దారవీడు, సిటిజన్ టైమ్స్ మే 19**

మండల పరిధిలోని గుండంచర్ల గ్రామ పంచాయతీ చెంచు కాలనీ నందు మంగళవారం 'జన్ బాగిదారి' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో స్థానిక చెంచు గిరిజనుల జీవన ప్రమాణాలు, వారి దైనందిన సమస్యలతో పాటు ముఖ్యంగా ఆరోగ్య సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి మరియు వారి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీరు, రహదారులు, ఇతర మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే వైద్య సిబ్బంది సమక్షంలో స్థానికుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ ప్రత్యేక గ్రామ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. జాన్ సుందరం, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎ. శ్రీహర్ష, గ్రామ రెవెన్యూ అధికారి ఆదినారాయణ, స్వర్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య మరియు అంగన్‌వాడీ సిబ్బందితో పాటు మాజీ సర్పంచ్ ఇండ్ల రామకృష్ణా రెడ్డి, చెంచు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పోరుబాటతోనే ప్రభుత్వంలో కదలిక

### - మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**సిటిజన్ టైమ్స్ నాగర్‌కర్నూల్, మే 19**

పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ సర్కార్‌కు బీఆర్ఎస్ హెచ్చరిక - మర్రి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల తర్వాత సమీక్ష నిర్వహించడం రాజకీయ ఒత్తిడుల ఫలితమేనని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ చేపట్టనున్న "పోరుబాట" పాదయాత్ర నిర్ణయంతోనే సీఎం రేవంత్ రెడ్డి నిద్రలేచారని ఆయన ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయినా, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విలువైన రెండున్నరేళ్ల సమయాన్ని వృథా చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు వ్యయం భారీగా పెరుగుతోందని ఆరోపించారు. కాలువల టెండర్లను రద్దు చేయడం, రెండున్నరేళ్లుగా పనులు నిలిపివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్కరోజు కూడా పాలమూరు ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష చేయలేదని విమర్శించారు. కేసీఆర్‌పై కక్షతో రైతులను మోసం చేయవద్దని, పాలమూరుకు అన్యాయం చేయొద్దని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. ఇప్పటికే పనులు పూర్తై ఉంటే ఈ ఏడాది నార్లాపూర్‌తో పాటు ఏదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్లలో దాదాపు 45 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేదన్నారు. ప్రాజెక్టు పనులను రెండున్నరేళ్లుగా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా త్వరలో నార్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు బీఆర్ఎస్ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 15న మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశమై కార్యాచరణ ప్రకటించారని చెప్పారు. పాదయాత్ర ముగింపు సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను తీసుకురావాలని ప్రతిపాదించినట్లు వెల్లడించారు.



రైతులు, ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించాలని నిర్ణయించడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిఘటన పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాలమూరు ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారని పేర్కొన్నారు. ఈ సమీక్ష కేవలం మొక్కుబడిగా కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో పాడైన రెండు మోటార్లకు వెంటనే మరమ్మతులు చేసి, మొత్తం అయిదు మోటార్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నార్లాపూర్-ఏదుల-వట్టెం మధ్య నిలిచిపోయిన పనులను పూర్తి చేసి ఈ ఏడాదే నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పోరుబాట కారణంగానే ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, పనులు ప్రారంభమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన డ్రగ్ ఇన్స్పెక్టర్





**అమలాపురం సిటిజన్ టైమ్స్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ మే 19**

ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అమలాపురం వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అమలాపురం ఆర్టీసీ డిపోలో 6 వ రోజు నిర్వహించిన మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం ఉదయం డ్రగ్ ఇన్స్పెక్టర్ బత్తిన శ్రీనివాసరావు ప్రారంభించగా ఈ కార్యక్రమంలో రోహిణి ఆసుపత్రి డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రసాద్ పాల్గొనగా ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు యర్రమిల్లి విశ్వేశ్వరరావు ( విస్సు), ముఖ్య సలహాదారు నంబూరి విశ్వనాథం, కార్యదర్శి నూలు సూరిబాబు, కోశాధికారి శ్రీకాకోలపు రాంపండు, కార్యవర్గ సభ్యులు, పసుమర్తి గోపాలకృష్ణ, భోజన పల్లి కేశవ కృష్ణ, నంబూరి శ్రీనివాస్, అప్పన ప్రసాద్ తదితరులు వారి వారి సేవలు అందించారు 20వ తేదీ బుధవారం నుంచి కొద్ది రోజులు సినిమా రోడ్డు నందుగల యర్రమిల్లి వారి పెట్రోల్ బంకు వద్ద బాటసారుల దాహార్తిని తీర్చేందుకై అచ్చట నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### - ట్రాఫిక్ సీఐ హజరతయ్య

### - 15మంది వాహన చోదకులకు జరిమానా

**ఒంగోలు, సిటిజన్ టైమ్స్ మే 19**

మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, త్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని వాహనదారులందరూ మోటార్ వెహికల్ నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఒంగోలు ట్రాఫిక్ సీఐ సి. హెచ్ హజరతయ్య పేర్కొన్నారు. వాహన తనిఖీలలో భాగంగా ట్రాఫిక్ పోలీ సులు వాహనాలు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడు పుతూ పట్టుబడిన వారిలో 15 మందిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా 15 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి =ం. 10,000/- చొప్పున =ం. 1,50,000/- జరిమానా విధించారని సిఐ తెలిపారు.




# నిషేధమా.. నువ్వెక్కడ..!?

### జిల్లాలో విస్తరిస్తున్న ప్లాస్టిక్ భూతం -తాత్కాలిక దాడులతోనే సరిపెడుతున్న అధికారులు

### డ్రైనేజీల్లో పేరుకుపోతున్న కవర్లు.. పెరుగుతున్న కాలుష్యం



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ మే 19**

జిల్లాలో నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించి, విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు చిన్నచిన్న దుకాణాలు, కిరాణా షాపులు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ వ్యాపార కేంద్రాల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు విరివిగా విక్రయమవుతున్నాయి. ఈ వ్యాపారంలో అధిక లాభాలు ఉండటంతో కొంతమంది వ్యాపారులు అధికారుల తనిఖీలను లెక్కచేయకుండా ప్లాస్టిక్ అమ్మకాలను కొనసాగిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరోవైపు సంబంధిత శాఖల అధికారులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి కొంత సరుకును స్వాధీనం చేసుకోవడం తప్ప కఠిన చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాడి పారేసిన ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు రహదారులు, కాలువలు, డ్రైనేజీల్లో పేరుకుపోవడంతో కాలుష్యం తీవ్రరూపం దాల్చుతోంది. ముఖ్యంగా వర్షాకాలంలో డ్రైనేజీలు మూసుకుపోయి మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వ్యాపిస్తోంది. దోమలు పెరిగి ప్రజారోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతోంది. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్లాస్టిక్ వాడకం భూగర్భజలాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్లాస్టిక్‌ను తగలబెట్టడం వల్ల కార్సినోజెనిక్ వాయువులు విడుదలై క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. భవిష్యత్తులో మానవ మనుగడకే ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు నూలు, జనపనార, కాగిత సంచుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు కేవలం దాడులు మాత్రమే కాకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే సుందరయ్య ఆశయాల లక్ష్యం

### ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ మే 19**

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆశయాలు నెరవేర్చడమే మనము ఆయనకు ఇచ్చే నివాళి అని సిపిఎం పార్టీ మార్కాపురం జిల్లా కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్ లో మంగళవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య సైకిల్ మీద పార్లమెంట్ కి వెళ్ళే వాడని ఇది ఆయన నిరాడంబర జీవితానికి నిదర్శనం అన్నారు. వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం సొంత గ్రామం నుంచి ఉద్యమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు అన్నారు. ప్రస్తుత పాలకులు ప్రజల ఉపాధిని దెబ్బతీసేలా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నా రన్నారు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న పాలకులపై పోరాటాలు చేయడం ద్వారా సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# జనగణన అత్యంత కీలకం

## జిల్లా రెవెన్యూ అధికారి వీర్ల సుబ్బారావు

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 19**

దేశ భవిష్యత్తుకు, ప్రణాళిక అధ్యయనానికి జనగణన అత్యంత కీలకమని డిజిటల్ జనగణన దేశ వికాసానికి నాంది పలుకుతుందని డిఆర్ఓ వి .సుబ్బారావు తెలిపారు. మంగళవారం రాష్ట్ర జనగణన సంచాలకులు జే. నివాస్ అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గృహ గణన పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ తొలి దశలో భాగంగా మే 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఇళ్ల జాబితా, గృహ గణన హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. మే 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు సాగనున్న ఈ బృహత్తర కార్యక్రమ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో మొబైల్ అప్లికేషన్ ద్వారా ఈ గణన అత్యం త పారదర్శకంగా జరుగు తోందని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా సమీక్షలో భాగంగా సంచాలకులు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారన్నారు?.జిల్లా వ్యాప్తంగా నియమించబడిన ఎన్యూమరేటర్లు ఇందులో 80 శాతం పైగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారన్నారు.డిజిటల్ యాప్ ద్వారా వేగంగా వివరాలను నమోదు చేస్తున్నారన్నారు. మొదటి మూడు రోజులు ఏరియా మ్యాపింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం ప్రతి ఇంటినీ జియో-ట్యాగింగ్ చేస్తూ వసతుల వివరాలను డిజిటల్ రూపంలో సేక రిస్తున్నారన్నారు.?స్వీయ గణన ఏప్రిల్ 16 నుండి 30 వరకు ఆన్‌లైన్



ద్వారా ప్రజ లు స్వయంగా నమోదు చేసుకున్న వివరాలను ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయికి వెళ్లి వేగంగా ధృవీకరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏడో స్థానంలో 79.47 శాతంతో గృహ గణన ప్రక్రియ లో నిలిచిందన్నారు. డేటా భద్రత ఉంటుందని వదంతులు నమ్మవద్దన్నారు. జనగణన చట్టం 1948 ప్రకారం ప్రజలు అందించే వ్యక్తిగత వివరాలు అత్యం త రహస్యంగా ఉంచబడ తాయన్నారు. ఈ డేటాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఇతర సంస్థలతోనూ పంచుకోవడం జరగదన్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతాలు, ఆస్తుల పత్రాలు, ఆదాయ వివరాల వంటి సున్నిత మైన సమాచారాన్ని ఈ సర్వేలో సేకరించడం లేదని స్పష్టం చేశారు. కాబట్టి ప్రజలు ఎటువంటి భయాందోళనలు చెందకుండా ఎన్యూమరేటర్లకు పూర్తిగా సహకరించాలని కోరారు.?సంక్షేమ పథకాలకు ఈ వివరాలు ముడి పెట్టరని ఈ గణన కేవలం భవిష్యత్తు ప్రణాళికలు, మౌలిక వసతుల విద్యుత్, తాగునీరు, ఇళ్లు కల్పన కోసం ఉద్దేశించిన గణాం కాల సేకరణ మాత్రమేనన్నారు. దీనివల్ల ప్రస్తుతం అందుతున్న ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు కావన్నారు. దీనిపై తప్పుడు ప్రచారాలు నమ్మ వద్దని కోరారు.?ప్రత్యేక వర్గాలపై దృష్టి పెడుతూ సమాజం లోని అట్టడుగు వర్గాలు, గిరిజన ప్రాంతాలు, నిరాశ్రయులు హోమ్‌లెస్ మరియు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ల వివరాలు ఏ ఒక్కటి కూడా విడిపోకుండా ప్రత్యేక ప్రణాళికతో నమోదు చేయాలని ఆదేశించారు.?మే 30 వ తేదీతో గృహ గణన ముగియనున్న నేపథ్యం లో రాబోయే రోజుల్లో ప్రక్రియను మరింత వేగవంతం చేసి, ఎలాంటి తప్పులు లేకుండా వంద శాతం ఖచ్చితత్వంతో పూర్తి చేయాలని ఆయన జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగిం చినా, ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చినా చట్టపరమైన చర్యలు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్థగణాంక అధికారి ఎం.మురళీకృష్ణ, జనగణన జిల్లా ఇన్చార్జి అధికారి తరుణ్, సాంకేతిక బృందం, సెక్షన్ సూపరింటెండెంట్లు నాగలక్ష్మమ్మ ఉప తాహసిల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంచేదిశగా పరిశోధనలు సాగాలి



**తాడేపల్లిగూడెం :( సిటిజన్ టైమ్స్ ): మే:19**

రైతుల ఆదాయం పెంచేదిశగా ఉద్యాన విశ్వవిద్యాలయం సరికొత్త ఆలోచనలతో పరిశోధనలు చేయాలని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్న గూడెం డా.వై.ఎస్. ఆర్.ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం తేనె పెట్టెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఉద్యాన విశ్వవిద్యాలయం ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారని, అందుకు అనుగుణంగా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఆలోచనలు చేయాలని అన్నారు. అంతర పంటల విషయంలో రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు అందిస్తే వివిధ రకాల వాణిజ్య పంటలు సాగు చేసి ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. కొబ్బరి అంతర్ పంటగా కోకో, పోక చెక్క తదితర పంటలను సాగు చేసి మంచి ఆదాయం సాధిస్తున్నారన్నారు. ఆయా భూముల రకాలను బట్టి ఏఏ పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుంది అనే విషయంపై రైతులు అవగాహన కలిగించాలని అన్నారు. వ్యవసాయాన్ని పరిశ్రమగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ ఉద్యాన వాణిజ్య పంటల్లో ఈ ప్రాంతం ప్రథమ స్థానంలో ఉండే విధంగా విశ్వవిద్యాలయం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తేనెటీగల పెంపకం దారులకు సబ్సిడీ పై తేనే పెట్టెలను పంపిణీ చేశారు. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె.ధనుంజయ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు తోపాటు పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, పసుమర్తి రామ లక్ష్మణ్, వర్తనపల్లి కాశి వాడపల్లి సుబ్బరాజు, కొనగల హరినాథ్, పసల కొండ అరసాల నారాయణ, కేతిరెడ్డి రాంబాబు, వేదపూడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా మలేరియా అధికారి



**రామచంద్రాపురం సిటిజన్ టైమ్స్ మే 19**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్రాక్షారామం ను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె.ఎన్ శ్రీనివాస్ విజిట్ చేసారు.జ్వరం సంబంధిత కేసులకు మలేరియా,డెంగ్యూ రక్త పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. లేబరేటరీ నందు టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గత సంవత్సరం లో డెంగ్యూ వ్యాధి వచ్చిన ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వల్ ఆపరేషన్ నిర్వహించాలని సూచించారు. అన్ని సచివాలయంలోనూ ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.హాస్టళ్లలో దోమల సీజన్ (ముఖ్యంగా వర్షాకాలం) ప్రారంభం కావడానికి ముందుగానే స్ప్రేయింగ్ చేయడం అనేది జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం యొక్క అత్యంత కీలకమైన నిబంధన ఈ సంవత్సరం కూడా రామచంద్రపురం మండలంలో హాస్టల్స్ లోను, గురుకుల పాఠశాలలోనూ పిల్లలు చేరడానికి ముందుగానే ఇండోర్ స్ప్రేయింగ్ చేయించాలని తెలిపారు. విద్యార్థులు హాస్టల్లో చేరకముందే అక్కడ పరిసర ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్లు చేపట్టాలని తెలిపారు. అనంతరం లేబరేటరీను సందర్శించి వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రత్న సుధ, డాక్టర్ సందీప్ నాయుడు డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు, సూపర్వైజర్లు శ్రీనివాస్ , వరలక్ష్మి ,ల్యాబ్ టెక్నీషియన్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు ఎంఈవో నల్లబోతుల అశ్వనీ కుమార్

**గిద్దలూరు, సిటిజన్ టైమ్స్, మే 19**

ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి ని కార్యాలయంలో గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి నల్లబోతుల అశ్వనీ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, బోధన విధానాలు తదితర అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారి కి సమగ్రంగా వివరించారు. మండలంలోని విద్యా పరిస్థితులపై ప్రత్యేక నివేదికను అందించినట్లు సమాచారం. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంపై కూడా విస్తృతంగా చర్చించారు. ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విధానం, డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే చర్యలు, తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశాలు వంటి అంశాలను జిల్లా విద్యాశాఖాధికారి కి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను కూడా తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సూచించినట్లు తెలిసింది. గిద్దలూరు మండలంలో విద్యాభివృద్ధికి మరింత కృషి చేస్తామని మండల విద్యాశాఖాధికారి నల్లబోతుల అశ్వనీ కుమార్ తెలిపారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నిరసనలు హాస్యాస్పదం...

### రోడ్లు వెయ్యకుండా రోడ్డు టాక్స్ పేరుతో సెస్ వసూలు చేసిన ఘనత వైయస్ జగన్ ది..

### ఇప్పుడు వైసీపీ నాయకులు రిక్షాలు తొక్కి డ్రామాలు వెయ్యడం చూసి ప్రజలే అసహ్యించుకుంటున్నారు...

### కొత్తపేట ఎమ్మెల్యే బందారు సత్యానందరావు...



**రావులపాలెం సిటిజన్ టైమ్స్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ నాగ శ్రీనివాస్ మే 19**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై నిరసనల పేరుతో వైసిపి నాయకులు రిక్షాలు తొక్కి ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో ఆయన ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి 24 వరకు జగన్ పాలనలో డీజిల్ రేట్లు 22 నుంచి 27 శాతానికి, పెట్రోల్ రేట్లు 31 నుంచి 35 శాతానికి పెరిగాయన్నారు. వైసీపీ పాలన ఐదేళ్లలో ఒక్క లీటర్ పెట్రోల్ ధర 2019 తో పోలిస్తే 41 రూపాయలు పెరిగిందన్నారు.అప్పట్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలతో పాటు వైసిపి ప్రభుత్వం సైతం సెస్ పేరుతో పెట్రోల్ ధరల భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ఈ సందర్భంగా అప్పట్లో తెలుగుదేశం పార్టీ నిరసన తెలియజేస్తే అప్పటి మంత్రి కొడాలి నాని ఏకవచనంతో మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై నిరసనలు తెలియజేస్తే వెళ్ళి కేంద్రం వద్ద చేయాలి కానీ రాష్ట్రంలో చేస్తారా? అంటూ దుర్భాషలాడిన వీడియోలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయన్నారు. ఇప్పుడు పెరిగిన ధరలు ఎవరు పెంచారో వైసీపీ నాయకులు గమనించకుండానే రిక్షాలు తొక్కడం సరైనదేనా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా పెట్రోల్ ధర గాని డీజిల్ ధర కాని పెంచలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దేశంలోనే అత్యధికంగా పెట్రోల్,డీజిల్ రేట్లు మన రాష్ట్రంలో పెరిగాయన్నారు. ఒక్క రోడ్డు కూడా నిర్మించకుండా, గుంతలయినా పూడ్చకుండా రోడ్ డెవలప్మెంట్ సెస్ పేరుతో పెట్రోల్, డీజిల్ పై పన్నులు వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.పక్క రాష్ట్రాలతో పోల్చితే అప్పట్లో మన రాష్ట్రంలోనే లీటరుకు రూ. 5నుంచి రూ. 10 వరకు ధరలు అధికంగా ఉండేవన్నారు. అటువంటిది ఇప్పుడు డ్రామాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇంధన ధరలు ఎందుకు పెరిగాయో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా మధ్య జరిగిన యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయన్నారు. ప్రతిపక్షంగా ఏదో తమ ఉనికి కాపాడుకోవడం కోసం ఇక్కడి నాయకులు హడావుడి చేస్తున్నారన్నారు. ఈ అంశాలన్నీ ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు డ్రామాలు కట్టి పెట్టాలన్నారు. లేకుంటే వారు మరింతగా ప్రజల్లో పలచన అయ్యే అవకాశం ఉందన్నారు.

# అవుట్ ఫాల్ స్లూయిస్ పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన... ఎమ్మెల్యే దేవ..



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మే 19**

అంతర్వేది దేవస్థానం గ్రామంలో వశిష్ఠ ఎడమ ఏటిగట్టుపై గల రాళ్లకాలువ డ్రెయిన్‌పై రూ. 2 కోట్ల 85 లక్షల నిధులతో చేపట్టనున్న అవుట్ ఫాల్ స్లూయిస్ పునఃనిర్మాణ పనులకు నేడు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఐదు అవుట్ ఫాల్ స్లూయిస్‌లు ఉన్నాయని, వీటి ద్వారా అదనపు నీరు సముద్రం, గోదావరిలోకి వెళ్లాల్సి ఉంటుందని, అయితే గత కొంతకాలంగా సరైన నిర్వహణ లేకపోవడం వల్ల నీటి ప్రవాహం సక్రమంగా సాగక, ఉప్పు సాంద్రత పెరగడం, పంట పొలాలు ముంపుకు గురికావడం వంటి సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్నాయని తెలియజేశారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా రాళ్లకాలువ డ్రెయిన్‌పై ఆధునిక సదుపాయాలతో అవుట్ ఫాల్ స్లూయిస్ పునర్నిర్మాణ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే దేవ తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత నీటి పారుదల వ్యవస్థ మెరుగుపడి, ముంపు సమస్యలు తగ్గడంతో పాటు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కడలి అవుట్ ఫాల్ స్లూయిస్ నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని, మరో పది రోజుల్లో ఆ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పనులను ఏ ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ రాజమండ్రి వారు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ జి నరసింహారావు, గోదావరి డెల్టా అధ్యక్షులు జి శ్రీనివాసు, డీసీ చైర్మన్ ఆకన బాబ్జీ నాయుడు, ఎంపీపీ మల్లిబాబు, ముప్పర్తి నాని, నీటి సంఘాల అధ్యక్షులు, ఎస్ యి శ్రీనివాసు, ఈఈ శ్రీనివాసు, జె ఈ రాజు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామం అభివృద్ధి

**కొణిజర్ల:( సిటిజన్ టైమ్స్): మే:19**



ఏలూరు జిల్లా, చింతల పూడి నియోజకవర్గం, లింగపాలెం మండలంలో గల కొణి జర్ల గ్రామంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి ఉరుకులు పెడు తుందని గ్రామ స్థానికులు ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ - బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ పల్లె శ్రీను తెలపడం జరిగింది. గత ప్రభుత్వంలో మా గ్రామంలో ఎలాంటి వసతులు లేకుండా అభివృద్ధి లేకుండా ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చాక మా సమస్యల గురించి మా నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సమస్యలకు పరిష్కార దిశగా మా ఎమ్మెల్యే మాకు తోడు ఉండటం జరిగిందని తెలిపారు. మారుమూల మా గ్రామాలకు రోడ్లు లేక చాలా ఇబ్బంది పడ్డామని, కూటమి ప్రభుత్వం వచ్చాక మా గ్రామం చాలా అభివృద్ధి చెందిందని మెయిన్ రోడ్డుకు రావడానికి కూడా రోడ్లు వేశారని, మా నియోజకవర్గ ప్రజలు, మా గ్రామ పంచాయతీ ప్రజలు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారని తమ సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది. పార్టీ కోసం చాలా కష్టపడ్డానని, చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, పార్టీ ఆ కష్టాన్ని గుర్తించి నాకు తగిన హోదాలు ఇచ్చారని పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకొని ప్రజలకు ఏ సమస్య వచ్చినా మా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలకు తగిన పరిష్కారం అయ్యేలా ప్రజలకు తోడ్పడతానని పేర్కొన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి కుల మత పార్టీ భేదం లేకుండా అందుతున్నాయని, స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తామని తెలిపారు.

## 28న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

**సిటిజన్ టైమ్స్ నాగర్‌కర్నూల్, మే 19**



నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా అంధత్వ నియం త్రణ సంస్థ ఆధ్వ ర్యంలో ఈ నెల 28వ తేదీ గురువారం ఉచిత కంటి చికిత్స మరియు ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ కొత్ర బాలాజీ తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణం లోని పాత కలెక్టరేట్ భవనంలో గది నంబర్--102లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా క్యాటరాక్ట్ (ముత్యంబిందు) ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు మహబూబ్‌నగర్ జిల్లా ఏనుగొండలోని లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించబడతాయని, రోగులను ప్రత్యేక అంబులెన్స్ ద్వారా తరలించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రోగులు ముందుగానే బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని రిపోర్టులు వెంట తీసుకురావాలని సూచించారు. అలాగే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డు జిరాక్స్ ప్రతితో పాటు ఫోన్ నంబర్ తీసుకురావాలని తెలిపారు. ఆపరేషన్ అనంతరం రోగులను ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు నాగర్‌కర్నూల్ పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద దింపనున్నట్లు వెల్లడించారు. వివరాలకు 9440876556, 7386940480 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# బుట్టబొమ్మ తొలిసారి హద్దులు చెరిపేసిందా?



జెన్నీ వెడ్స్ సన్నీ 2ని ప్రమోట్ చేస్తున్నప్పుడు మేధా శంకర్ గ్రీన్ లెహంగాలో స్టన్స్ చేసింది



బుట్టబొమ్మగా ఫేమస్ అయిన పూజాహెగ్డే కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఒకప్పుడు వరుస విజయాలతో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న ముద్దుగుమ్మకు కొంతకాలంగా అదృష్టం కలిసిరావడం లేదు. తెలుగు,తమిళ్ లో కొన్ని సినిమాలు చేతిలో ఉన్నా? అవి రిలీజ్ అయి సక్సెస్ అయ్యే వరకూ గానీ అమ్మడి కెరీర్ ఎలా ఉంటుందన్నది క్లారిటీ రాదు. ప్రస్తుతం వరుణ్ ధావన్ సరసన -హై జవాని- అనే హిందీ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాతోనైనా బాలీవుడ్ లో మళ్లీ సక్సెస్ అందుకోవాలని ఆశపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించి ముంబై వర్గాల్లో ఓ ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.పూజా హెగ్డే ఈ చిత్రం కోసం గ్లామర్ హద్దులను చెరిపేసి నటిపస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. సాధారణంగా తన సినిమాల్లో గ్లామర్‌కు ప్రాధాన్యత ఇచ్చే పూజా ఈ హిందీ ప్రాజెక్ట్ కోసం మరింత బోల్డ్‌గా కనిపించబోతోందని సమాచారం. బాలీవుడ్ నెటిజన్లను , యువతను ఆకట్టుకోవడానికి ఆమె ఈ విధమైన మేకోవర్ ను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

-హై జవాని- చిత్రం యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతోంది. వరుణ్ ధావన్ వంటి ఎనర్జిటిక్ హీరో సరసన పూజా నటిస్తుండటంతో ఇద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందనే అంచనా లుంటాయి. ముఖ్యంగా పాటల్లో , కొన్ని కీలక సన్నివేశాల్లో పూజా గతంలో ఎన్నడూ లేని విధంగా గ్లామర్ యాంగిల్‌ను ప్రదర్శించబోతోందని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. నటనకే పరిమితం కాకుండా బోల్డ్ యాంగిల్ తోనైనా తాను అనుకున్నది సాధించలనే పట్టుదలతో కనిపిస్తుంది. ప్రచార చిత్రాలు , లీక్ అయిన వార్తలు మాత్రం అమ్మడు అందాల ఆరబోతపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నాయి. సౌత్ సినిమాల్లో పద్ధతిగా కనిపించి మెప్పించిన భామ నార్త్ మార్కెట్ కోసం ఇలా రూట్ మార్చడం చర్చనీ యాంశమైంది. మారుతోన్న ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకోవడంలో భాగంగానే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.వరుస పరాజయాలు ఎదురైనప్పుడు నటీనటులు ఇమేజ్‌ను మార్చుకోవడం సహజం. పూజా హెగ్డే కూడా అదే బాటలో పయనిస్తుంది. -హై జవాని- సక్సెస్ ఆమె బాలీవుడ్ కెరీర్‌కు ఊపిరి పోయడమే కాదు. మళ్ళీ టాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించడానికి దోహదప డుతుందని అమ్మడు బలంగా నమ్ముతుంది. షూటింగ్ దశలోనే ఇంతటి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా విడుదల తర్వాత ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి. మొత్తంగా పూజా హెగ్డే కెరీర్ గ్రాఫ్‌ను మళ్ళీ పైకి తీసుకెళ్లడానికి సర్వశక్తులూ ఒడ్డుతోంది. హద్దులు చెరిపేయడం అనేది గ్లామర్ పరంగానే కాకుండా వైవిధ్యమైన పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉందనే సంకేతంగా భావించొచ్చు.



స్టైలిష్ కో-ఆర్డ్ ఫోటోషూట్‌లో కావ్య థాపర్ గ్లామర్‌ను ప్రసరిస్తుంది



# వైభవోపేత ఇన్నింగ్స్..

## విధ్వంసం సృష్టించిన వైభవ్..


## రాజస్థాన్ ఘన విజయం

జైపూర్: ఐపీఎల్ 2026లో భాగంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన కీలకమైన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 221 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ (93; 38 బంతుల్లో 7 ఫోర్లు, 10 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించాడు. ధ్రువ్ జురెల్ (53నీ; 38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ సాధించాడు. యశస్వి జైస్వాల్ (43; 23 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలర్లలో ఆకాశ్ మహరాజ్, మోహ్సిన్ ఖాన్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఈ విజయంతో రాజస్థాన్ రాయల్స్ తన ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత మెరుగు పరుచుకుంది. ఈ విజయంతో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో 4వ స్థానానికి చేరుకుంది. ఈ జట్టుకు ఇంకో మ్యాచ్ మిగిలి ఉంది. మే 24న ముంబయితో తలపడనుంది. ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే నేరుగా ప్లేఆఫ్స్‌నకు క్వాలిఫై అవుతుంది. అంతకు ముందు లఖ్‌నవూ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (96; 57 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. జోష్ ఇంగ్లిస్ (60; 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. రిషభ్ పంత్ (35) ఫర్వాలేదనిపించాడు. నికోలస్ పూరన్ (16) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో యశ్ రాజ్ పుంజా 2, జోఫ్రా ఆర్చర్ 1 వికెట్ తీసుకున్నారు.

# వీటికి చెలగాటం.. వాటికి ప్రాణసంకటం...

## ప్లేఆఫ్స్ రేసులోని జట్లతో ఆడుకుంటున్న కింది వరుస టీమ్స్

ఐపీఎల్ 19వ సీజన్ లీగ్ దశ చివరికొచ్చింది. ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతోంది. లీగ్ దశలో ఇంకో 8 మ్యాచ్‌లు మాత్రమే ఉండగా.. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ బెర్తులు ఖాయం చేసుకున్నాయి. మిగతా ఒక్క స్థానం కోసం విపరీతమైన పోటీ నెలకొంది. మరోవైపు టాప్-2లో నిలిచే జట్లేవన్న దానిపైనా ఉత్కంఠ నెలకొంది. అయితే ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన.. ముందంజ వేసే అవకాశాలు తక్కువగా ఉన్న కింది వరుస జట్లు.. పైనున్న వాటితో ఒక ఆట ఆడుకుంటున్నాయి. పరిస్థితి చూస్తే వీటికి చెలగాటం, వాటికి ప్రాణసంకటం అన్నట్లుగా ఉంది. ఈ ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శనతో చాలా ముందుగానే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి ముంబయి ఇండియన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్. ఆ రెండు జట్లూ ఒకే రోజు ఎనిమిదో ఓటమిని ఖాతాలో వేసుకుని పోటీ నుంచి తప్పుకొన్నాయి. ఐతే అప్పటిదాకా పేలవంగా ఆడుతున్న ఈ రెండు జట్లూ తర్వాతి మ్యాచ్‌ల్లో మాత్రం రెచ్చిపోయాయి. తమ ప్రయాణం నామమాత్రంగా మారాక ముంబయి, లఖ్‌నవూ స్వేచ్ఛగా ఆడడం మొదలుపెట్టాయి. తమకంటే మెరుగైన ప్రదర్శన చేస్తున్న, ప్లేఆఫ్స్ రేసులో ముందుకు వెళ్తున్న జట్లకు చెక్ పెట్టాయి. లీగ్ ప్రథమార్ధంలో అదరగొట్టి ఆ తర్వాత లయ తప్పినప్పటికీ.. ప్లేఆఫ్స్ రేసులో మెరుగైన స్థితిలోనే ఉన్న పంజాబ్‌కు ముంబయి చెక్ పెట్టింది. తర్వాత ఆర్సీబీ చేతిలో కూడా ఓడిన పంజాబ్.. ఇప్పుడు చివరి మ్యాచ్ గెలిచినా ముందుంజ వేయడం సందేహంగా మారింది. మరోవైపు పేలవ ప్రదర్శన చేస్తూ వచ్చిన లఖ్‌నవూ.. ప్లేఆఫ్స్ రేసులో పైపైకి వెళ్తున్న చెన్నైని ఓడిస్తుందని ఎవ్వరూ అనుకోలేదు. ఈ ఓటమి చెన్నై అవకాశాలను బాగానే ప్రభావితం చేసింది. తాజాగా హైదరాబాద్ చేతిలోనూ ఓడిన సీఎస్కే 13 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లతో ఉంది. చివరి మ్యాచ్‌లోనూ నెగ్గి, మిగతా సమీకరణాలు కూడా కలిసొస్తేనే చెన్నై ముందంజ వేయగలదు. అది చాలా కష్టమే. మరోవైపు ప్లేఆఫ్స్ అవకాశాలు తక్కువగా ఉన్న కోల్‌కతా.. గుజరాత్‌కు షాకిచ్చింది. లీగ్‌లో తన పనైపోతున్న దశలో ఆ జట్టు పతాక స్థాయిని అందుకుని, ఏకంగా 248 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ ముందు నిలిపింది. ఆ జట్టు ఛేదించలేక ఓటమిని మూటగట్టుకుంది. సన్‌రైజర్స్ చెన్నైని ఓడించడంతో గుజరాత్ ముందంజ వేయగలిగింది. లేకుంటే కష్టమయ్యేది. ఇక ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించిన, సాంకేతికంగా మాత్రమే పోటీలో ఉన్న దిల్లీ క్యాపిటల్స్ సైతం.. తన కంటే మెరుగైన స్థితిలో ఉన్న రాజస్థాన్ రాయల్స్‌కు చెక్



పెట్టింది. ఒక దశలో సునాయాసంగా ముందంజ వేసేలా కనిపించిన రాయల్స్.. వరుసగా మూడో ఓటమితో తన అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

**చివరి షాకులు ఎలా ఉంటాయో?**

రాయల్స్.. లఖ్‌నవూ, ముంబయి జట్లతోనే తన చివరి రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆ రెండు జట్లకు అచ్చంగా ఇది చెలగాటం, రాయల్స్‌కు ప్రాణ సంకటం లాంటిదే. తాము ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి కదా అని ఏ ఐపీఎల్ జట్టూ నామమాత్రపు మ్యాచ్‌లను తేలిగ్గా తీసుకోవు. వీలైనన్ని ఎక్కువ విజయాలతో టోర్నీని ముగిస్తేనే బ్రాండ్ వాల్యూ నిలబడుతుంది. పట్టికలో కాస్త పైన గౌరవప్రదమైన స్థానంతో ముగించాలని ప్రతి జట్టూ చూస్తుంది. కాబట్టి ముంబయి, లఖ్‌నవూ జట్లతో.. రాయల్స్‌కు ప్రమాదమే. మరోవైపు, ప్లేఆఫ్స్ అవకాశాలు తక్కువే అయినప్పటికీ చివరి వరకు పోరాడాలని చూస్తున్న కోల్‌కతా.. తన చివరి రెండు మ్యాచ్‌ల్లో ముంబయి, దిల్లీలను ఢీకొనబోతోంది. మరి ఆ జట్టుకు ఎలాంటి ఫలితాలు వస్తాయో చూడాలి. టోర్నీని గొప్పగా ఆరంభించి, తర్వాత వరుసగా ఆరు పరాజయాలు ఎదుర్కొన్న పంజాబ్ కింగ్స్.. ముందంజ వేయాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో ఎల్ఎస్‌జీని ఢీకొనబోతోంది. ఆ జట్టు పరిస్థితేంటో మరి? ఇంకా ఒక ప్లేఆఫ్స్ బెర్తు తేలాలి. అలాగే టాప్-2 నిలిచి క్వాలిఫయర్ ఆడే జట్లేవో నిర్ణయం కావాలి. అందువల్ల ఈ ఐపీఎల్ చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. బహుశా ఈ సీజన్‌లో ఏ ప్రాధాన్యం లేని, నామమాత్రం అనదగ్గ మ్యాచ్ ఒక్కటీ ఉండకపోవచ్చేమో.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776